

9వ పేజీలో...

## విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి

కలెక్టరేట్లో నూతన చాంబర్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 15, ఫిబ్రవరి 2025 16 పేజీలు

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగి తమ సత్తా నిరూపించుకొని ఆయా గ్రామ సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ఎంపిపిలు,జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూ ఊరిన రాజకీయ పార్టీల నేతల గుండెల్లో రిజర్వేషన్ల టెన్షన్ పట్టుకొంది. ఈ సారి స్థానిక సంస్థల బరిలో తాను పోటి చేయాలని మహిళలకు రిజర్వేషన్లు అయితే తమ కుటుంబ సభ్యులకు ఇప్పించుకోవాలని ఉర్రూతలుగిన నేతల కంట్లో కారం పడ్డట్లయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో 50శాతం లోపు రిజర్వేషన్లు అయ్యాయి. కులగణన ఆధారంగా బిసిల సంఖ్య పెరగడంతో వారికి 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మెజార్టీ స్థానాలు అంటే ఎస్సీ,ఎస్టి, బిసిలకు కలిపి 65శాతం స్థానాలు రిజర్వేషన్లకు ఖరారు కానున్నాయి. మిగిలిన 35శాతం అన్ రిజర్వుడు సిట్లలో మాత్రమే డబ్బున్న ఆదిపత్య వాదులు పోటి చేసే అవకాశం ఉంది. అందులోనూ మహిళా రిజర్వేషన్లు పోను మిగిలిన జనరల్ సీట్లు తక్కువగా ఉండే అవకాశం ఉండటంతో నేతల్లో టెన్షన్ మొదలైంది.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:




2వ పేజీలో...

# స్థానిక సమరం కోసం..
# రూ.లక్షల ఖర్చు

బిసి రిజర్వేషన్ పెరగడంతో టెన్షన్ టెన్షన్

ఆశించిన స్థానం దక్కదని నేతల్లో ఆందోళన

ఈ ఎన్నికల్లో పోటి చేసి ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో కొందరు అభ్యర్థులు స్థానిక సంస్థల్లో 6 నెలలుగా ఎప్పుడూ లేని విధంగా పండుగలు పెళ్ళిళ్ల ఉన్నందున గ్రామస్థుల ఇండ్లలోకి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసి బహుమతులు ప్రధానం చేసి వస్తున్నారు. అలాగే ఈ సారి సంక్రాంతి పండుగను మునుపెన్నడూ లేని విధంగా క్రీడలు, ముగ్గుల పోటిలు పాటల పోటిలు, పరుగు పందెలు వంటివి నిర్వహించి లక్షలాది రూపాయలు వెచ్చించి పోటిలు నిర్వహించారు. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1057 గ్రామ పంచాయతీలు ఉండగా ఎంపిటిసి స్థానాలు 565, జెడ్పిటిసి స్థానాలు 42 వరకు ఉన్నాయి.వీటి ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం సన్నద్దం చేసింది.

# అమ్మో.. కల్తీ మద్యం?

తాగిన 24 గంటల్లోనే వ్యక్తి మృతి

సీసాలో మిగిలిన మందు తాగిన మరో వ్యక్తికి సీరియస్

ఏం జరుగుతుందో తెలియక భయాందోళనలో గ్రామస్తులు

కల్తీ జరిగిందా... పాయిజన్‌గా మారిందా..?

విచ్చలవిడిగా కల్తీ మద్యం తయారీ..?

కొరవడి ఆబ్కారీ నిఘా...

పాల్వంచలో ఎక్కడ చూసినా ఇదే చర్చ...

కొత్తగూడెం, ప్రభాతవార్త:

మద్యం సీసా కొనుగోలు చేసుకొని అందులో సగం తాగిన వ్యక్తి కేవలం 24 గంటల వ్యవధిలోనే అస్వస్థతకు గురై మృతి చెందగా... అతని బంధువు అదే సీసాలోనే మద్యం తాగి అతను కూడా అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు... ఈ విషయం గురించి తెలిసిన వారంతా ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. ఇప్పుడే కదా మనతో మాట్లాడి.. వెళ్లిన వ్యక్తి అప్పుడో చనిపోయాడని చెప్పడం ఏంటంటూ ఆ గ్రామస్తులంతా షాక్ అయ్యారు.. అయితే అసలు విషయం తెలిసిన వాళ్లంతా భయాందోళన చెందుతున్నారు. ఏది అసలైన మద్యమో... ఏది కల్తీ మద్యమో... ఏది విషపూరితమైన మద్యమో తెలియక మందుబాబులు బెంబేలెత్తుతున్నారు... ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి.



2వ పేజీలో...




2 లో..

# సహకార సంఘాల..
# కాలపరిమితి పెంపు

కృతజ్ఞతలు తెలిపిన ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి

డిసిసిబి చైర్మన్ ల తో సహా ,పాలక వర్గాల కాలపరిమితిని 6 నెలలకు పెంచిన ప్రభుత్వం

హర్షం వ్యక్తం చేసిన సొసైటీ అధ్యక్షులు

ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి

అందరూ ఊహించినట్లే రాష్ట్ర ప్రభుత్వం సహకార వ్యవసాయ పరపతి సంఘాల కాలపరిమితిని ఆరు నెలలకు పెంచింది. రేపటితో వ్యవసాయ పరపతి సంఘాలతో పాటు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు



14వ పేజీలో...

# శైలో బంకర్ నుంచి విముక్తి కల్పించండి

అర్ధనగ్నంతో రహదారిపై రాస్తారోకో

ఖమ్మం టూవైజాగ్ రహదారి స్తంభించిన ట్రాఫిక్

ట్రాఫిక్ నియంత్రించిన పోలీసులు

సత్తుపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

## స్థానిక సమరం కోసం లక్షల ఖర్చు

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులకు సైతం ఎన్నికల శిక్షణ తరగతులను నిర్వహించి బ్యాలెట్ బాక్సులను సన్నద్ధం చేశారు. ఈ తరుణంలో బిసి, కులగణనలో తప్పులు దొర్లాయని అలాగే ఇంకా 4శాతం జనాభా సర్వే జరగలేదని ఈ తరుణంలో ఎన్నికలు నిర్వహించాయి. అలాగే బిసిల సంఘాలు సైతం కులగణన తప్పులు తడక అంటూ ఆరోపించాయి. దీంతో మిగిలిపోయిన ఇండ్ల కులగణనను ఈ నెల 16 నుంచి 28వ తేది వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో మరోవైపు ఎస్సీల వర్గీకరణ కూడా కార్యరూపం దాల్చలేదు. వీటిన్నంటి నేపథ్యంలో ఎన్నికలు వాయిదా వేయడం జరిగింది. అదే విధంగా మార్చి, ఏప్రిల్ నెలలో పిల్లలకు వివిధ రకాల పరీక్షలు ఉండటం సిబ్బంది కూడా పరీక్షల నిర్వహణ పనుల్లో నిమగ్నమై ఉండటం, మె నెలలో ఎండ తీవ్రత ఉన్నందు వలన జూన్‌లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాజకీయ వర్గాల బోగట్ట. స్థానిక సంస్థల ఎన్నికలను ఆశించి ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసిన ఆశావాదులు రిజర్వేషన్లు జరగనుండటంతో డబ్బు వృదా అయిపోఇందని తమ చేసిన సేవలు, విలువైన సమయం కోల్పోయామనే భావన వారిలో నెలకొంది. సహజంగా ఎస్సీ, ఎస్టీలతో పాటు బిసి నియోజకవర్గాల్లో పోటి అంత తీవ్రంగా ఉండదు. జనరల్ కేటగిరి స్థానాల్లో లక్షల రూపాయలు ఖర్చు చేయడంతో పాటు నువ్వానేనా అన్నట్లు జరుగుతాయి. ఈ స్థానాల్లో ఖర్చు కూడా మద్యం, మాంసంతో పాటు డబ్బు పంపిణి వంటివి పెరిగిపోతుంది. రిజర్వేషన్ల పుణ్యమా అని బిసిలకు 50శాతం ఉండాల్సిన రిజర్వేషన్లు 65శాతానికి పెరిగే అవకాశం ఉండటంతో తాము ఆశించిన స్థానిక సంస్థల స్థానాలు దక్కకపోవచ్చనే ఆందోళన కొందరు నేతల్లో మొదలైంది. బిహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో రిజర్వేషన్లు 50శాతానికి మించి చేయడం ఆ రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడంతో గతంలో సుప్రీంకోర్టు పెంచిన రిజర్వేషన్లను రాజ్యాంగ విరుద్దమంటూ కొట్టివేసింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా 65శాతం వరకు రిజర్వేషన్లు ఉండటంతో కొందరు ఆశావాహులు కోర్టుకు వెళ్లాలని కూడా పరిశీలిస్తుంది.

ఒకవైపు స్థానిక సంస్థలు ఎన్నికలు వాయిదా పడటం మరోవైపు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని డబ్బులు ఖర్చు చేసిన ఆశావాహులు తమకు అనుకున్న స్థానాలు దక్కవని ఆలోచనతో న్యాయస్థానానికి వెళ్ళే ఆలోచన కూడా పరిశీలిస్తుంది. రిజర్వేషన్లు పుణ్యమా అని ఆయా స్థానాలు ఆశించిన నేతల్లో టెన్షన్ మొదలైంది.

## అమ్మో... కల్తీమద్యం...?

**(మొదటి పేజీ తరువాయి..)**

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసకాలనీ మొర్రేడు వాగు నుంచి వెళ్లే దారిలో ఉన్న పేట చెరువు గ్రామంలో పుట్ట నరేష్ అనే వ్యక్తి ప్రతీరోజు ఓప క్వార్టర్ మద్యం సేవించేవాడు. అలవాటులో భాగంగా ఈ నెల 11వ తేదీన రాత్రి పుట్ట నరేష్ ఎక్కడి నుంచి కోటర్ మందు తెచ్చాడో తెలియదు కాని వేరే బ్రాండ్ ఎంహెచ్ మందు కొనుగోలు చేసుకొని ఇంటికి వచ్చాడు. అందులో సగం మందు తాగిన తర్వాత తీవ్ర అస్వస్థతకు గురై 12వ తేదీన మృతి చెందాడు. 12వ తేదీన కుటుంబ సభ్యులు, బందువులు అందరూ కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. అయితే ఆ కార్యక్రమం అంతా పూర్తి అయిన తర్వాత మృతుడి బావ అయిన బొజ్జ వెంకట్ ఆ ఇంట్లో ఆ సీసాలో మిగిలి ఉన్న మందును తాను కూడా సేవించాడు. అతను కూడా వెంటనే అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రికి తరలించి చికిత్స అందుతున్నారు. ఈ విషయమై పాల్వంచలో ఇదే చర్చ జరుగుతోంది.

**- అమ్మో... కల్తీమద్యం...?!!**

గ్రామాల్లో ఉండే ప్రజలు కాయకష్టం చేయడం, కూలీనాలీ చేసుకొని జీవిస్తుంటారు. పొద్దంతా ఎండలో కష్టపడి మేషన్‌పనితో పాటు ఇతర కష్టతరమైన పనులు చేసి ఇంటికి వస్తారు. రాత్రి అయిన తర్వాత సమీపంలోని బెల్టు షాపుల్లో మద్యం సేవించి ఇంటికొచ్చి వండింది తినేసి పడుకుంటారు. ఇది వారి దైనందిన జీవితంలో రొటీన్‌గా మారింది. అయితే రోజువారీగానే మృతుడు కోటర్ మందు తీసుకొని ఇంటికొచ్చి అందులో సగం తాగి మిగిలిన సగం రేపు తాగుదామని అనుకున్నాడో ఏమో తెలియదు కానీ సగం మందు తాగిన తర్వాత తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతని పరిస్థితిని కుటుంబ సభ్యులు గమనించే లోపే అతను మృత్యువాత పడ్డాడు. ఇదిలా ఉండగా మృతుడు బావ మరుసటి రోజు అదే సీసాలోని మందు తాగి అతను తీవ్ర అస్వస్తతకు గురి కావడంతో ఖమ్మం తరలించి చికిత్స చేయిస్తున్నారు. అయితే మృతుడు ఎక్కడి నుంచి మందు తీసుకొచ్చాడో తెలియదు కానీ మందు తాగిన 24 గంటల్లో చనిపోవడం ఏంటని అందరూ షాక్‌కు గురయ్యారు. అయితే ఇది ఖచ్చితంగా కల్తీ మద్యం ద్వారానే జరిగి ఉంటుందని, కల్తీ మద్యంలోనే ఏదో తేడా జరిగి ఉంటుందని, అందుకే ఆ మందు విషపూరితమై ఉంటుందని పలువురు చెప్పుకుంటున్నారు.

**- కొరవడి ఆబ్కారీ నిఘా...**

విచ్చలవిడిగా కల్తీ మద్యం సరఫరా అవుతున్నా కానీ పర్యవేక్షించాల్సిన ఆబ్కారీ శాఖ ఎందుకు మౌనంగా ఉంటోందని తెలియడం లేదని, ఆబ్కారీ శాఖ నిఘా కొరవడంతోనే సిండికేట్‌లు కల్తీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. పాల్వంచలో ఇప్పుడు ఎక్కడ విన్నా ఇదే చర్చ జరుగుతోంది. కల్తీ మద్యం ద్వారానే ఇది జరిగి ఉంటుందని, లేకపోతే ఎప్పుడూ మద్యం తాగే వాడు వెంటనే చనిపోవడం ఏంటి... ఆ మందు తాగిన అతని బావ కూడా సీరియస్‌గా ఉండటం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. నిత్యం పర్యవేక్షించి కల్తీ మద్యం విక్రయాలు, అధిక ధరలకు మద్యం విక్రయాలు జరగకుండా చూడాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడం వల్లనే ఇలా జరిగి ఉంటుందని పలువురు అధికారుల తీరును తప్పు పడుతున్నారు. ఇప్పటికైనా ఆబ్కారీ అధికారులు స్పందించి మరలా ఇలాంటి సంఘటనలు జరగకుండా, అసలు వారు తాగిన మద్యంలో ఏదైనా కల్తీ జరిగిందా లేదా ఆ మద్యమే విషపూరితంగా మారిందా, అసలు మృతుడు ఎక్కడ మద్యం కొనుగోలు చేశాడో అనే విషయాలపై విచారణ జరిపించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సహకార సంఘాల కాల పరిమితి పెంపు

**(మొదటి పేజీ తరువాయి..)**

( డిసిసిబి) పాలక మండళ్ళ కాల పరిమితి ముగియనుంది. కాగా ఆయా పాలకమండల్ల తరఫున రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలుసుకొని తమ పదవీ కాలాన్ని మరికొంత కాలం పొడిగించాలని నాయకులు విజ్ఞప్తి చేసినట్లు ప్రచారం జరిగింది. పాలకమండల్ల పదవి కాలం ముగియనుండడంతో పదవీ కాలాన్ని పొడిగిస్తారా, లేక ఇన్చార్జిల వ్యవస్థ వస్తుందా అనే చర్చ సర్వత్రా జరిగింది. కాగా ప్రభుత్వం సహకార సంఘాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9 డిసిసిబి పాలకమండల్ల పదవీ కాలాన్ని ఆరు నెలలకు పొడిగిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ప్రభాత వార్తతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలకవర్గాల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలకు పొడిగించడంపై తాను హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఈ సందర్భంగా డిసిసిబి పరిధిలో ఉన్న వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గాలతో పాటు డీసీసీబీ చైర్మన్ ల తో సహా ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని కాల పరిమితిని పెంచడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద ఇప్పటివరకు అధికారంలో కొనసాగిన వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గాలు, డిసిసిబి పాలక మండళ్లు మరో ఆరు నెలల పాటు అధికారంలో ఉండనున్నాయి.

# నేడు ఖమ్మంలో కల్వకుంట్ల కవిత బీసీ రౌండ్ టేబుల్ సమావేశం

**కల్వకుంట్ల కవిత పోరాటం వలనే బీసీ ఉద్యమం బలోపేతం**

**మహిళా బిల్లు బీసీ కులగణనకు కవిత చేసిన ఉద్యమం తోనే సత్ఫలితాలు**

**బీసీ రౌండ్ టేబుల్ కు బీసీలంతా కదిలి రావాలి**

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ జె సి కృష్ణ**

ఖమ్మం , ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఖమ్మం లోని సప్తపది ఫంక్షన్ హాల్ లో శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఎస్బిఐటి ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ జాగృతి జిల్లా శాఖ, బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆర్ జె సి కృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత నిర్వహిస్తున్న పోరాటం వలనే బీసీ ఐక్యత ఉద్యమం బలోపేతం అయిందన్నారు. రాష్ట్రంలోని బీసీలంతా కవిత ఉద్యమం తోనే ఏకతాటి పైకి వచ్చి బీసీ హక్కుల కోసం గళమెత్తుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కులగణన నిర్వహించాలని కవిత సంవత్సర కాలంగా నిర్వహిస్తున్న పోరాట ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేయడానికి ముందుకు వచ్చిందని తెలిపారు. పార్లమెంటులో మహిళా బిల్లు కు చట్టబద్ధత చేయాలని ఢిల్లీలో నిర్వహించిన ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టం చేసిందన్నారు. బీసీలకు



చట్టసభలలో విద్యా ఉద్యోగ అవకాశాలలో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని పట్టు వదల కుండా చేసిన ఉద్యమం తో కాంగ్రెస్ ప్రభుత్వం తలొగ్గిందని తెలిపారు. ప్రభుత్వ నిర్వహించిన కులగణన తప్పులతడకగా ఉందని కవిత గళమెత్తడంతో రీ సర్వేకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. శనివారం ఖమ్మంలో నిర్వహిస్తున్న కల్వకుంట్ల కవిత బిసి రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా చరిత్రలో పెను మార్పులను తీసుకొని వస్తుందని పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బిసి రాజకీయ నాయకులు , కుల సంఘాల నాయకులు, బిసి విద్యావంతులు, బీసీ మహిళలు, బీసీ యువత, విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరా రు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పవన్ నాయక్, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు గుంటి అరుణ పాల్గొన్నారు.

# రెవెన్యూ అదుపులో జెసిబి, టిప్పర్, ఇసుక ట్రాక్టర్

## మట్టిమాఫియా పై అధికారుల విజృంభణ

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*




అక్రమంగా చెలరేగుతున్న మట్టిమాఫియా గ్యాంగ్ పై అధికారులు తమ సత్తా చాటారు. మండలంలో అనేక చోట్ల మట్టి, ఇసుక అక్రమంగా తరలిపోతున్నాయనే సమాచారంతో అటు రెవిన్యూ అధికారులు, పోలీస్ యంత్రాంగం తమ డేగ కళ్ళను ఫోకస్ చేశాయి. ఎప్పటి నుండో తరతరాలుగా పొలిటికల్ ఇన్ఫ్యూలెన్స్ తో తన హవా నడుపుతున్న కొందరు మాఫియా గ్యాంగ్ ను అధికారులు ఎట్టకేలకు పట్టుకోగ లిగారు. వివరాలను పరిశీలిస్తే మండలంలోని చలమప్పగూడెం, రెడ్యాలపాడు, తొట్టిపంపు, మల్లెల వాగు పరిసర ప్రాంతాలనుండి యదేశ్చగా తరలుతున్న అక్రమ ఇసుక, ఇతర ప్రభుత్వ భూముల నుండి ట్రిప్పర్ ల ద్వారా తరలుతున్న మట్టి మాపియాను శుక్రవారం రెవిన్యూ , పోలీస్ అధికారులు అధుపులోకి తీసుకున్నారు. గురువారం ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. గతంలో ట్రాక్టర్ ల ద్వారా మట్టిని తరలిస్తుండే గ్యాంగ్ ప్రస్తుతం ట్రిప్పర్‌ల ద్వారా మట్టిని డంప్ చేసి వేరే ఇతరులకు అధిక ధరలకు విక్రయిస్తు న్నారనే ఆరోపణలు మండలంలో అనేకం ఉన్నాయి. ట్రాక్టర్ మట్టిని వందల రూపాయలకు వినియోగదారులకు, నర్సరీ వ్యాపారులకు విక్రయిస్తే పెద్దగా లాభం రాడంలేదని, ఐనా ఎంతకాలం ఇలా చిన్న చిన్న వాటితో డబ్బులు వెనకేస్తాం...? వేస్తే.. పెద్దమొత్తంలోనే తక్కువ సమయంలోనే వేయాలనే నినాదంతో ఏకంగా ట్రిప్పర్ ల ద్వారా మట్టిని తోడేస్తున్నట్లు స్థానికులు కొందరు ఆరోపిస్తున్నారు. ఒక్కో ట్రిప్పర్ మట్టిని దాదాపుగా 9 వేలనుండి, ఆపై వరకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు కొందరు బాదితులు వాపోతున్నారు. ఇంతటి ఘరానా అక్రమాలకు పాల్పడుతున్న వారికి అధికారుల అండదండలు ఉన్నాయా..? లేక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయా...? లేక మరే ఇతర శక్తులు వీరిని ప్రోత్సహిస్తున్నాయనే కోణంలో అధికారులు పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే పట్టుబడిన జెసిబి, ట్రిప్పర్ లను చూసీ చూడనట్లు గా వ్యవహరించి వదిలి వేయాలని కొందరి నుండి ఫోన్ కాల్స్ వస్తున్నా యనే సంగతులు కూడా చర్చలు చేసుకుంటు న్నారు. ఐతే ఈ విషయంలో అధికారులు చాలా స్పష్టతగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. నిబంధనలకు వ్యతిరేకంగా , అక్రమంగా చేస్తున్న దందాల విషయంలో ఎవరైనా తమ నోటీస్ కు వస్తే పట్టుబడిన తర్వాత వదిలే ప్రసక్తి ఏమాత్రం ఉండబోదనే విషయాన్ని అధికారులు చెప్పకనే చెబుతున్నారు. ఈ విషయం పై రెవిన్యూ ఇన్‌చార్జి తహశీల్దార్, డిప్యూటి తహశీల్దార్ వాణి ని వివరణ కోరగా ప్రభుత్వ , ఉన్నత అధికారుల ఆదేశానుసారం అక్రమంగా మట్టిని గానీ లేదా ఇసుకను గాని తరలిస్తే వదిలిపెట్టే ప్రసక్తి లేదని , చాలా కఠినంగా నిబంధనలు ఉన్నాయన్నారు. మండలంలో ఎక్కడైనా ఇటువంటి అక్రమార్కులు సంచరిస్తున్నట్లు గ్రామస్థుల దృష్టికి వస్తే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను, వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం అక్కడకక్కడే ఇద్దరు

## ఖమ్మం కోదాడ నేషనల్ హైవే పై ప్రమాదం

*ముదిగొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 14.*



డ్రైవర్ ఓనర్ నిర్లక్ష్యం వల్ల ముదిగొండ మండల పరిధిలో ని గోకినపల్లి ముదిగొండ జాతీయ రహదారి మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం ఉదయం చోటు చోటుచేసుకున్నది. ఘటన సంబంధించిన వివరాలు నేలకొండపల్లి మండల పరిధిలో ని గువ్వలగూడం గ్రానైట్ నుండి గ్రానైట్ పీసులను(రాళ్ల మొక్కలు) డీసీఎం లో ఖమ్మం తరలిస్తున్నారు. ఈ క్రమంలో ముదిగొండ గ్రామ శివారులో ఖమ్మం కోదాడ జాతీయ రహదారిపై డీసీఎం వెళ్తుండగా దారి మధ్యలో డీసీఎం యొక్క చక్రం విడిపోవడంతో డీసీఎం పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఖమ్మంలో నివసిస్తున్న సునావత్ వీరన్న (45), బానోతు హుస్సేన్ (45), ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా బానోతు రామదాసు, వంకుడోత్ కర్ణ, ఏ. అశోక్, బానోత్ కుమార్, బోడ సుందర్ కు గాయాలు అయ్యాయి. కేలోతు రవి, తేజావత్ వినోద్ కు ఎలాంటి గాయాలు కాలేదు. నిర్లక్ష్యం వహించి ప్రమాదానికి కారణమైన వాహన యజమాని గాదె రాంబాబు, డ్రైవర్ వీరన్న ల మీద ఝలక్ మృతుడు సునావత్ వీరన్న (45), ఇచ్చారు భార్య సునావత్ భార్గవి కొంచెం తెలుపగలరు ఫిర్యాదు మేరకు సీఐ,మురళి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శివ పంచనామా అనంతరం ఇద్దరు మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు గాయాలు అయినా ఐదుగురు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సీఐ మురళి తెలిపారు.





# రోడ్డు భద్రతపై కెఓసీలో పోలీసుల అవగాహన...

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలో పోలీసులు కోయగూడెం ఓసి లో పనిచేసే అధికారులు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించినట్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి చంద్రభాను మాట్లాడారు. ఈ మధ్యకాలంలో జరిగే దొంగతనాల గురించి, దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సీసీ కెమెరాలు యొక్క ప్రాముఖ్యతను, దొంగతనాల గురించి సింగరేణిలో పనిచేసే సెక్యూరిటీ సిబ్బందికి, పలు సూచనలు చేశారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, డ్రగ్స్, ఇల్లీగల్ యాక్టివిటీస్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.సురేష్, బోడు ఎస్సై పి శ్రీకాంత్, కోయగూడెం ఓసి ప్రాజెక్టు మేనేజర్ సౌరబ్ సుమన్, డిప్యూటీ మేనేజర్ రవికుమార్, అండర్ మేనేజర్ మధుసూదన్, సెక్యూరిటీ ఇన్చార్జ్ అంజిరెడ్డి పాల్గొన్నారు.



## 280 కింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత..

*.టేకులపల్లి, ప్రభాతవార్త:*

టేకులపల్లిమండలంలోని కిష్టారం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం 280 క్వింటాల్లను లారీలో తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ఛేజ్ చేసి పట్టుకున్న సంఘటన. టేకులపల్లి మండలంలోని కిష్టారం, బర్లగూడెం తదితర గ్రామాల్లో సేకరించిన, రేషన్ బియ్యాన్ని తరతిస్తున్నారనే సమాచారంతో ,టాస్క్ ఫోర్స్ పోలీసులు వెంబడించారు. వారి రాక తెలుసుకున్న అక్రమార్కులు బర్లగూడెం మీదుగా, గుండాల రోడ్డుకు చేరుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు వెంటపడి పట్టుకున్నట్లు సమాచారం. బియ్యం లారీతో సహా డ్రైవర్, క్లీనర్ ని అదుపులోకి తీసుకొని కాచనపల్లి పోలీస్ స్టేషన్ లో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు. ఇదిలా ఉండగా, లారీ డ్రైవర్, క్లినర్ తో పాటు బియ్యం అక్రమంగా తరలించే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.



# నేరాలు-దారుణాలు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*చుంచుపల్లి, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:*

ఈ నెల 15వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బృందావనం, చుంచుపల్లి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సబ్ స్టేషన్ల పరిధిలోని విద్యానగర్ కాలనీ, నంద తండా, హౌసింగ్ బోర్డు, రాందాస్ తండా, చుంచుపల్లి తండా, ఎన్‌కే నగర్, బధావత్ తండా, బాబు క్యాంప్, రాంనగర్, సర్వారం, బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*



అప్పుల బాధ భరించలేక తీవ్ర మనస్థాపానికి గురై ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం మంగాపురంతండ గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తేజావత్ రామ(50) తనకున్న నాలుగు ఎకరాల పొలానికి తోడు మరికొంత కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. గత వానాకాలం సీజన్లో సాగుచేసిన పంటలను దక్కించుకునేందుకు అందిన కాడికి అప్పులు చేసి ఆరుగాలం కష్టించాడు. వాతావరణ మార్పులు చీడపీడల తీవ్రతతో పంట దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. వేసిన పంటలు, తగ్గిన దిగుబడులు, చేసిన అప్పులతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ప్రస్తుత సీజన్లో కూడా సాగు చేసిన పంటలు ఆశాజనకంగా లేకపోవడంతో అతన్ని తీవ్రంగా బాధించింది. దీనికి తోడు చేపల చెరువును లీజుకు తీసుకొని ఆరుగాలం కష్టపడి పని చేసిన అంచనాకు తగినట్లుగా ఆదాయం లేకపోవడంతో మరింత అప్పుల పాలయ్యాడు. చేసిన అప్పులు ఇక తీర్చలేమనే బెంగతో మనస్థాపానికి గురైన రామ ఈనెల 7వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రామ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ఆసుపత్రికి తరలించారు. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రామ భౌతిక కాయన్ని మాజీ గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు భూక్య కృష్ణ, గ్రామస్తులు మత్స్య పరిశ్రమ శాఖ వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, కోటేశ్వరరావు తదితరులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడి

*చండ్రుగొండ ప్రభాతవార్త*

మండలంలోని దామరచర్ల గ్రామంలో శుక్రవారం సాయంత్రం 05 00 గంటల సమయంలో వేముల వెంకటేశ్వర్రావు జమాయల్ తోటల్లో కొందరు కోడిపందేలు అడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు తిళీ। పాపయ్య ఆధ్వర్యంలో తమ సిబ్బందితో దాడి చేయగా ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రెండు కోడి పుంజులు మూడు వేల రూపాయల నగదు 7 మోటార్ సైకిల్ నాలుగు సెల్ఫోన్లను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు వీరిలో ఆరుగురు వ్యక్తులు పారిపోయినారని తెలిపినారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మ హ త్య

*కారేపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*



సంవత్సర కాలంగా ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది డీ బ్లాక్ లారీ ఆఫీస్ లో గుమస్తాగా పనిచేసిన నాగభూషణం శుక్రవారం సాయంత్రం కార్యాలయం గదిలో ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. మృతుడు గత 20 సంవత్సరాలుగా డీ బ్లాక్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో పనిచేస్తున్నాడు . ఈ మధ్యకాలంలో పనులు దొరకక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడని, దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్ల స్థానికులు భావిస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు .కుటుంబ పోషణకు సరిపడా డబ్బులు లేకపోవడంతో అప్పులు చేసినట్లు తెలుస్తుంది. . కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ కేసు విచారణ చేపట్టి శవ పంచానామ జరిగిన అనంతరం పోస్టుమార్టం కోసం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పెన్షనర్‌లకు లైఫ్ సర్టిఫికేట్లు అందజేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం, మండలం లక్ష్మీనగరం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్ మరియు ఫ్యామిలీ పెన్షనర్‌ల కు అందిస్తున్న లైఫ్ సర్టిఫికేట్లను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగాల సంఘం భద్రాచలం శాఖ అధ్యక్షులు జి. భూషణ్ రావు, జిల్లా సహాయ అధ్యక్షుడు ఎన్.ఎస్. అజరయ్య పర్యవేక్షణలో , మీసేవ, టీ యాప్ ఫోలియో/జీవన్ ప్రమాన్ ద్వార ఈ శాఖ పరిధిలో ఉన్న పింఛనర్ల కు ప్రత్యేక క్యాంపు నిర్వహించి సుమారు 35 మందికి లైఫ్ సర్టిఫికేట్ అందించడం జరిగింది. అదేవిధంగా చిన్న నల్లబెల్లి, పెద్ద నల్లబెల్లి ,కాశీనగరం, ఆర్.కొత్తగూడెం తదితర గ్రామాలలో ఉన్నటువంటి కదలలేని అనారోగ్య పరిస్థితులలో ఉన్నటువంటి పెన్షనర్ల ఇంటి వద్దకు నేరుగా వెళ్ళి డిజిటల్ సేవ జులిని జి.శివబాబు సహకారంతో లైఫ్ సర్టిఫికెట్ అతంటికేషన్ చేయించడం జరిగినది. యూనిట్ సభ్యులు సత్తిరాజు , గాంధీ, తులసమ్మ, కొండమ్మ తదితర పెన్షనర్లు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14.*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,గిరిజన సంక్షేమ శాఖ,భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బంజారాల కుల దైవమైన శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ 286వ జయంతి పురస్కరించుకొని పినపాక నియోజకవర్గ లో ఉత్సవాలు జరుపుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 74,000 వేల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది అని 15/02/2025 తేదీన అశ్వాపురం మండల డిసిసిబి బ్యాంక్ వెనుక భాగాన ఉన్న మినీ సేవా ఘాట్ నందు ఈ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ఉత్సవ కన్వీనర్ తెలిపారు. ఈ కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలలో బంజారా యువతీ యువకులు బంజారా సోదర సోదరీమణులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ఘనంగా డిఏఈ స్పోర్ట్స్ పోటీలు

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14.*

అశ్వాపురం మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీలో 39వ డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డిఏఈ) స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారంతో ముగిశాయి. ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా మానసిక ఉల్లాసానికి ఆరోగ్య సమస్యలకు దోహదపడతాయని అన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసి ఓడిపోయిన వారు కూడా విజేతలతో సమానమేనని క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ వాటిని హుందాగా తీసుకోవాలని అన్నారు. అనంతరం హెవీ వాటర్ ప్లాంట్ జనరల్ మేనేజర్ శర్మ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధాన ఉత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎంజి సీఏఓ శ్రీనివాసరావు హెవీ వాటర్ ప్లాంట్ కో కన్వీనర్ రఫిక్ అహ్మద్, మెంబర్ సెక్రటరీ సిహెచ్ కోటేశ్వరరావు మరియు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు, హెవీ వాటర్ ప్లాంట్ గౌతమి నగర్ కాలనీవాసులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





## గౌతమి నగర్ కాలనీని సందర్శించిన డిఎస్పీ

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14.*



మండల పరిధిలోని బారజల కర్మాగార గౌతమి నగర్ కాలనీని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సందర్శించి భారజల ఉద్యోగులతో ప్రాపర్టీ అఫెన్సెస్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గౌతమి నగర్ కాలనీలో సీసీ కెమెరాలు, పెట్రోలింగ్, పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయడం,కొత్త వ్యక్తులకు పాసులు జారీ చేయడంలాంటి విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్ఐలు అశోక్ రెడ్డి తిరుపతిరావు,ఏఎస్ఐ రమణబాబు, డీఏవో పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న భక్తులు

### నేడు వన ప్రవేశం చేయనున్న వన దేవతలు

*కరకగూడెం,ప్రభాత వార్త:*



మండలంలోని చిరుమళ్ళ పంచాయతి చిరుమళ్ళ గ్రామంలో జరుగుతున్న సమక్క, సారలమ్మ జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది. గురువారం వన దేవత గుట్ట నుంచి వన దేవతను సమ్మక్కను పూజారులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయం వద్ద గద్దెలపై కొలువు తీర్చారు. రాత్రి 1:30 గంటకు పూజారులు కున్నుల పండువగా పగిడిద్ద రాజుతో సమ్మక్క తల్లికి కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం శుంబు పండుగా సందర్భంగా భక్తులు వన దేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించారు. శనివారం వన దేవతలను వన ప్రవేశం చేయనున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. వన దేవతలు వన ప్రవేశంతో జాతర ముగింపు అవుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## 15 న కొడవటంచ జాతర వేలం పాటలు

*రేగొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*

ఈ నెల 15 శనివారం రోజున కొడవటంచ జాతర వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు. జాతరలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుట, లడ్డు, పులిహోర అమ్ముకొనుటకు సీల్డ్ టెండర్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తడకలు, పందిళ్ళు, రంగులు, సున్నాలు వేయుటకు బహిరంగ వేళములు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గలవారు ఇట్టి టెండర్లు పాల్గొనగలరని తెలిపారు.

## ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో ఎస్సార్ఎస్పీ ఆయకట్టు రైతులకు నష్టం

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్

*రేగొండ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :*



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయన రావు నిర్లక్షయంతో ఎస్సార్ఎస్పీ ఆయకట్టు 9746 ఎకరాల రైతులకు తీవ్ర నష్టం జరిగిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆరోపించారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఎస్సార్ ఎస్పీ కాలువ పూడిక తీత పనులను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి యాసంగి నాటుకు ముందే చెరువులను ఎస్సార్ఎస్పీ నీటితో నింపాడని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సత్యనారాయన రావు మాత్రం రైతులు నారు వేసే సమయం పూర్తయ్యాక ఇప్పుడు నీళ్ల తెస్తున్నానని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో నీటిని అందిస్తే రైతులు ఇతర పంటలకైన వినియోగించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. పూడికతీత కూడా అసంపూర్తిగా చేస్తున్నారని దీని వల్ల చివరి ఆయకట్టు కు నీళ్లు ఎలా చేరుతాయని ప్రశ్నించారు. రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ఆడగకుండానే చెక్ డ్యాం లు నిర్మించిన గండ్ర వెంకటరమణారెడ్డి ని విమర్శించడం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే పూర్తిగా కాలువల్లో పూడిక తీసి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ సామల పాపిరెడ్డి, మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్, బీఆర్ఎస్ రేగొండ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి, బీసీసెల్ మండల అధ్యక్షులు బండి రమేష్, నాయకులు మైస జీవన్, ఎద్ల గణేష్ పాల్గొన్నారు.

# కమ్మలకు కాపుగాస్తున్న సీఐ

### బాధితులను బెదిరించిన ఏఎస్పై లక్ష్మణ్ చౌదరి , సీఐ.. న్యాయం చెయ్యాలని బాధితులు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు.

*చింతకాని.. ప్రభాతవార్త ఫిబ్రవరి 14*





చింతకాని పోలీస్ స్టేషన్ ను తన సొంత ఇల్లు గా మార్చుకొని తనకు ఇష్టం వచ్చినట్లు నిందితులను వెనకేసుకొనుస్తూ అగ్రవర్ణాలకు ఊడిగం చేస్తూ.. కమ్మ కులస్తులకు కాపలాధారిగా పనిచేస్తున్నా వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి. నాగేశ్వరావు డిమాండ్ చేశారు గత ఐదు రోజులు క్రితం నాగులవంచ గ్రామంలో పెట్రోల్ బంక్ లో జరిగిన చిన్న ఘర్షణలో వారిపై కఠినమైన సెక్షనులు సంబంధించిన కేసులు నమోదు చేయడమే కాకుండా వారి మోటార్ సైకిళ్లను సీజ్ చేసి వాళ్లను గత వారం రోజుల నుండి పోలీస్ స్టేషన్లో ఉంచి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చితకబాదటం ఏంటని వారు మండిపడ్డారు అంతేకాకుండా ఇదే స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేస్తున్న లక్ష్మణ్ చౌదరి అనే ఏఎస్ఐ కూడా తమ సామాజిక వర్గానికి సపోర్ట్ చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ దళితుల్ని చిన్నచూపు చూస్తున్నారని అసభ్య పదజాలాలతో తిడుతున్నాడని బాధితులు తెలిపారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో మాదిగలను చిన్న చూపు చూస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నానన్నారు ఎటువంటి తప్పు చేయని వారిని చితకబాదిన సీఐ వెంటనే విధులు నుండి తొలగించాలని వారు హెచ్చరించారు ఈ రాష్ట్రాన్ని పాలించే ఉప ముఖ్యమంత్రి తన తన సొంత నియోజకవర్గంలో ఇలాంటి అక్రమ కేసులు బనాయించే వారికి సపోర్టుగా చేస్తున్న బట్టి విక్రమార్క తన పదవికి రాజీనామా చేయాలని వారు పేర్కొన్నారు సొంత నియోజకవర్గాంలోనే మాదిగల కి ఇంత అన్యాయం జరిగితే రాష్ట్రాన్ని ఏం కాపాడతాడని వారు ఎద్దేవా చేశారు మాకు రక్షణ ఎక్కడ.? చట్టాలు లేవా అని బాధితులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగినరు ఒక ఎస్సీ దళిత కుటుంబానికి సంబంధించినటువంటి వ్యక్తి ని దారుణంగా ఒక సీఐ కొట్టడం సిగ్గుచేటని కాపాడాల్సిన పోలీస్ లే ప్రజల్ని ఇలా స్టేషన్ కు పిలిచి కొట్టడం ఎంతవరకు న్యాయమని ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షాన తక్షణమే కమ్మల సపోర్టుగా ఉన్న సిఐను రిమూవ్ చేయాలని వారు కోరారు బాధితులకు న్యాయం జరిగేంతవరకు బాధితుల పక్షాన బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటదని ఉన్నారు ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు బీఎస్పీ మధిర నియోజకవర్గం ఇంచార్జి దారేల్లి రమేష్,నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ చింతకాని మండల అధ్యక్షుడు ఊసికల నవీన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు రమేష్ బంధం వంశీ కార్తీక్ పాల్గొన్నారు




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఇది న్యాయవ్యవస్థపై జరిగిన దాడి...

## - సంఘీభావంగా విధులను బహిష్కరించిన న్యాయవాదులు

*కొత్తగూడెం లీగల్, - (ప్రభాతవార్త):*
రంగారెడ్డి జిల్లాలో న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా వారికి సంఘీభావం తెలుపుతూ ఏకగ్రీవంగా కొత్తగూడెం అసోసియేషన్ విధులు బహిష్కరించింది. ఈ సంఘటను తీవ్రంగా ఖండించి ,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన అత్యవసర సమావేశంలో సభాధ్యక్షులు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎమ్. ఎస్. ఆర్.రవిచంద్రలు మాట్లాడుతూ... రంగారెడ్డిలో న్యాయమూర్తి పై జరిగిన దాడిని మొత్తం న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తూ ఈ దాడిని కొత్తగూడెం బార్ అసోసియేషన్ గా తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. దాడికి సంఘీభావంగా ఏకగ్రీవంగా సమావేశం తీర్మానం చేసి విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు కటకం పుల్లయ్య మాట్లాడుతూ... ఇలాంటి దాడులు సామాన్యులకు న్యాయవ్యవస్థపై నమ్మకం లేకుండా, సామాన్య ప్రజలు బయాందోళనకు




గురయ్యే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు ఏ కరుణాకర్, ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జలసూత్రం శివరాంప్రసాద్, జీవీకే మనోహర్ రావు, వివి సుధాకర్ రావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, మల్లెల ఉషారాణి, మునిగడప వెంకటేశ్వర్లు, మారపాక రమేష్, కట్టుకోజ్వల నాగేశ్వరరావు ,ఎన్వి రాజేష్, మనుబోతుల సత్యనారాయణ, రావిరాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రెండువారాలకు పైబడి దగ్గు వస్తున్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 14 - (ప్రభాతవార్త):*
ఎవరికైనా సరే రెండు వారాలకు పైబడి దగ్గు వస్తుంటే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని, నిర్లక్ష్యం చేస్తే వ్యాధి ముదిరి నిండు ప్రాణాలు బలయ్యే ప్రమాదాలు కూడా లేకపోలేదని డాక్టర్ ఇ.రాము అన్నారు. రామవరం నేతాజీ ప్రైమరీ స్కూల్ సీఆర్పీ క్యాంపులో టీబీ హెల్త్ క్యాంపును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా షుగర్ ఉన్న వారితో పాటు టీబీ లక్షణాల గురించి వివరించారు. దగ్గుతో పాటు, తేమడ, అదే విధంతో తేమడలో రక్తం పడటం, రాత్రిళ్ళ చలి జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గుతున్నా, దగ్గినప్పుడు ఛాతినొప్పి వచ్చినా అవి టీబీ లక్షణాలని, వెంటనే వైద్యులను సంప్రదించుకొని మందులు వాడాలని చెప్పారు. టీబీహెచ్‌వీ కృష్ణవేణి, పీహెచ్ఎం శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు కవిత, రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, అలివేలు, రాధిక, ఆశాలు రాజమణి,భవానీలు పాల్గొన్నారు.

# అంతఃకరణ శుద్ధితో మన్నింపల కోసం వేడుకుందాం...

## - ఘనంగా షబ్ ఏ బరాత్...

*రుద్రంపూర్, ఫిబ్రవరి 14 - (ప్రభాతవార్త):*
షబ్ –ఎ–బరాత్ ఈ పుణ్య రాత్రి అల్లాహ్ సృష్టిలోని సమస్త మానవాళి మొక్క ఆయుష్షు, ఆహారము, సంపదను నిర్ధారిస్తాడని గౌతమ్ పూర్ మసీద్ కౌసర్ మౌలానా మొహమ్మద్ రహమత్ హుస్సేన్ రజిని అన్నారు. షబేఏ బారత్ పురస్కరించుకొని గురువారం రాత్రి జాగార కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షాబాన్ నెల 15వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఇస్లామీయ చరిత్రలో నిలిచిపోయింది. రంజాన్ నెలకు 15 రోజుల ముందు జరిగిన ఈ ఘటనను షబే బరాత్‌గా జరుపుకొంటారు. ఆ రోజు



రాత్రంతా ముస్లింలు జాగారం చేస్తూ మసీదుల్లో ప్రత్యేక నమాజులు ఆచరిస్తారు. నమాజుల అనంతరం తమ పూర్వీకుల సమాధులను సందర్శిస్తారు. వారి మగ్ఫిరత్ (మన్నింపు) కోసం దువా చేస్తారు. దువా అంటే వేడుకోలు. షాబాన్ నెల తొలి పదిహేను రోజులు ప్రవక్త (స) ఉపవాసాలు పాటించి రమజాన్కు సంసిద్ధులయ్యేవారు అని. రంజాన్ నెలను స్వాగతించే విధంగా ఎవరికి వారు సన్నద్ధం కావాలి. వీలైనన్ని ఎక్కువ ప్రార్థనలు చేసి దైవ సాన్నిధ్యాన్ని పొందాలిఖి అన్నారు. మన వల్ల తెలుసో తెలియక చేసిన పాపాల మన్నింప కోసం హృదయపూర్వకంగా భగవంతుని అర్థించాలని వాటిని జీవితంలో మళ్ళీ ఎప్పుడు చేయకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మసీదు ప్రెసిడెంట్ అబ్దుల్ ఉమర్, అబ్దుల్ ఫరీద్, గౌస్, తహేర్అలి బేగ్ , తహర్ పాషా,సిరాజ్,హుసం, మునవర్, ఉమర్, షాకీర్, పాషా, జహంగీర్ మియా,యాకూబ్,సలీం,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

# టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

*జూలూరుపాడు, (ప్రభాతవార్త):*
ఈ నెల 16న కొత్తగూడెం పట్టణంలో ఉర్దూ ఘర్‌లో జరుగుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ ను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జూలూరుపాడు మార్కెట్ యార్డ్ లో హమాలీలను, వెంగన్న పాలెం గ్రామపంచాయతీ వర్కర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ... హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ పై కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ, ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డును తక్షణమే శాశ్వత వ్యవసాయ మార్కెట్ గా ఏర్పాటు చేసి కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని గోపాలరావు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు నష్టంగా ఉన్న జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి బానోత్ ధనవంతరావు, తంబర్ల లక్ష్మీ, సోడె నరసింహారావు, బూరం నరసరావు, దొడ్డ ఉదయ్ కుమార్, కాలం ప్రశాంత్, తాటి నవీన్, కల్తీ సాయి, దబ్బా వెంకన్న, బొప్పిరెడ్డి వంశీ, శ్రీనివాసరావు, కాసిం, సునీత, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు దుస్తులు పంపిణీ



*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 14 - (ప్రభాతవార్త):*
లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామ శివారు గంగమ్మ కాలనీ, క్రాంతి నగర్, మైలారం మధ్య గుంపు, జీవాల వాగు (పునుకుడు చెలక) గొత్తి కోయ గ్రామాలలో గిరిజనులకు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యా నగర్ కాలనీ ఆధ్వర్యంలో నాణ్యమైన పాత చీరలు, పంచెలు, షర్టులు,ప్యాంట్లు, చిన్న పిల్లల డ్రెస్సులు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత పదేళ్లగా ప్రతి సంవత్సరం నాణ్యమైన వస్త్రాలను సేకరించి వివిధ గిరిజన గ్రామాల్లో పంపిణీ చేయటం జరిగుతుందని దానిలో భాగంగా ఈ సంవత్సరం గత నెల రోజులుగా వస్త్రాలను సేకరించి ఈ గ్రామాలకు రావటం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చేయటానికి మాకు సహకారం మాజీ సర్పంచ, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సెక్రటరీ సురేష్ కుమార్ తేరాల వీరభద్రం, తిరుపతి రెడ్డి, హైదరాబాద్ వాసులు మక్కెన అంజలి దేవి, శ్రీరామ మూర్తి, సభ్యులు పాండురంగారావు, విజయమోహన్, అంజనానందం, సీతారామ శాస్త్రి,మైనేని నాగేశ్వరరావు, కామేశ్వరరావు ,కొండా రాములు, జనార్ధనరావు, ధర్మారావు, అక్కినేని మురళి, జోసెఫ్, గురుమూర్తి, రాంప్రసాద్ , గ్రామ పెద్దలు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి ధరలు పెంచాల్సిందే..

## - మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలి..

*జూలూరుపాడు, - (ప్రభాతవార్త):*
గిట్టుబాటు ధర కోసం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి క్వింటాకు రూ.25వేల పైన చెల్లించాలని డిమాండ్ లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని, మిర్చి ధరల క్షీణతపై రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోందని సీపీఐ(ఎం) జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్ అన్నారు. తెగుళ్ల తీవ్రత, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ.25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా గిట్టుబాటు అవుతుందన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటాల్ రూ.23 వేలు ధర ఉందని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యం లో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు. జూలూరుపాడు లోని సిపిఎం కార్యాల యం లో. ముఖ్య కార్యకర్తల తో మాట్లాడు తూ... ఖమ్మం మార్కెట్‌కు లక్షల బస్తాలకు పైగా మిర్చి అమ్మకానికి వచ్చిందన్నారు. జెండా పాట రూ.14వేలకు పైగా పలికినా అధిక భాగం మిర్చిని క్వింటాల్ రూ.13 వేలలోపు ధరకే కొనుగోలు చేశారని తెలిపారు. పంట తెగుళ్ల బారిన పడటంతో నాణ్యత లేదనే పేరుతో



క్వింటా రూ.68 వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందు కొచ్చి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని, ప్రయివేటు వ్యాపారులు సైతం మంచి రేటు పెడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వల్లమల్ల చందర్‌రావు, గార్లపాటి వెంకటి, గడిదేశీ కనకరత్నం, అనగంటి సత్యనారాయణ, బోడ అభిమిత్ర, పెరుమాళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఏరియా ఆఫీసర్‌ను కలిసిన ఆంతోటి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 14 - (ప్రభాతవార్త):*
సౌత్ సెంట్రల్ రైల్వే భద్రాచలం రోడ్డు ఏరియా ఆఫీసర్ ఏఆర్ మీనాను సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి మెమోరా దం అందించారు. కొత్తగూడెం రీజియన్‌కు కోల్ ట్రా న్స్పోర్ట్ కు ఇవ్వవాలసిన రైల్వే రేకులను ఆర్‌సీహెచ్‌పీ, సీఎస్‌పీలకు సకాలంలో సప్లై చేయకపోవడం వలన, డామేజ్ రేకులను కూడా ఉండటం వలన ఆర్‌సీహెచ్‌పీ, సీఎస్‌పీల వద్ద బొగ్గు నిలవలు ఉంటున్నవన్నారు. లారీలు ద్వారా ట్రాన్స్పోర్ట్ వచ్చే బొగ్గుకూడా అంతరాయం జరుగుతుందని, సింగరేణి టార్గెట్ 72 మిలియన్ టన్నులు బొగ్గును సాధించాలని, డామేజ్ లేని రేకులను, ఆలస్యం చేయకుండా సప్లై చేయమని కోరారు.

# శ్మశాన వాటికలో అంత్యక్రియలు రూ.30 వేలు డిమాండ్

## - మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు

పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త: క్రైస్తవ శ్మశాన వాటికలో అంత్యక్రియల కోసం రూ.30 వేలు డిమాండ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్‌కాలనీకి చెందిన గార్లపాటి కిరణ్ తన సోదరుడు గార్లపాటి కుమార్ (35) అనారోగ్యంతో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడని, తన సోదరుడు క్రిస్టియన్ మతం స్వీకరించడం వల్ల ఆ మతాచారాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించాలని పూనుకున్నామని, దమ్మపేట సెంటర్ డౌన్‌లో గుట్టమూల మీద ఉన్న క్రిస్టియన్ స్మశాన వాటిక వద్దకు అంత్యక్రియల కోసం గుంట తీయడానికి వెళ్లామన్నారు. అయితే అక్కడ క్రిస్టియన్ శ్మశాన వాటిక కమిటీకి చెందిన ఒక వ్యక్తి మమ్మల్ని ఆపి మీరు ఇక్కడ దహన సంస్కారాలు నిర్వహించాలంటే రూ.30 వేలు మా చర్చిలో చెల్లించి ఆ రశీదు తెస్తే అప్పుడు దహన సంస్కారాలు చెయనిస్తామని అన్నాడని, మా వద్ద అంత లేదని రూ.5 వేలు ఇస్తామని ప్రతిమాలినా వినలేదని, చేసేదేమీ లేక బయట దహన సంస్కారాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ భూమిలో చనిపోయిన వారి దహన సంస్కారాలు చేసుకోవడానికి డబ్బులు అడుగుతున్న వారిపై విచారణ జరిపి మా లాంటి పేద కుటుంబాల వారు చనిపోయిన దహణ సంస్కారాలు నిర్వహించకుండా అడ్డుపడుతున్న క్రిస్టియన్ శ్మశాన వాటిక కమిటీ సభ్యులపై వారి కఠిన చర్యలు తీసుకోవాల్సి ందిగా కోరుతున్నామన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# పాలిటెక్నిక్ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: ఈనెల 11 12వ తేదీలలో రాష్ట్రస్థాయి క్రీడలు హైదరాబాదులోని రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగినాయి. ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడాకారులు పాల్గొన్నారు. అందులోనూ స్పోర్ట్స్‌లో రాష్ట్ర స్థాయి క్రీడలలో 100 మీటర్ల పరుగు పందెం మొదటి స్థానంలో, 200 మీటర్ల పరుగు పందెం మొదటి స్థానంలో, 400 మీటర్ల పరుగు పందెం మొదటి స్థానంలో, లాంగ్ జంప్ మొదటి స్థానం, డిస్కస్ త్రో ద్వితీయ స్థానం, 400 మీటర్ల రిలే ద్వితీయ స్థానం, బ్యాట్మెంటన్ డబుల్సు బాయ్స్ సెక్షన్ ద్వితీయ స్థానం బ్యాట్మెంటన్ సింగిల్స్ బాయ్స్ సెక్షన్ తృతీయ స్థానం షార్ట్ పుట్ త్రో సెక్షన్ మొదటి స్థానం మరియు బ్యాడ్మింటన్ బాయ్స్ ద్వితీయ స్థానం నందు రాష్ట్ర స్థాయి క్రీడలలో విద్యార్థిని విద్యార్థులు బహుమతులను కైవసం చేసుకున్నారు .అథ్లెటిక్స్ విభాగంలో ఓరల్ ఛాంపియన్షిప్ ను దీక్షిత్ అందుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను మరియు ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారావును ప్రిన్సిపాల్ బి .శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించినారు.



# యువతకు పరిశ్రమలు పెట్టుకునేందుకు స్థలాలు కేటాయించండి

## - చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకునేందుకు అవకాశం కల్పించండి

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గంలోని వెయ్యి మంది నిరుద్యోగ యువతకు చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకునేందుకు ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు అవకాశం కల్పించాలని, వారికి ప్రభుత్వం తరపున పరిశ్రమలకు స్థలాలు కేటాయించాలని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సింగరేణి కేటీపీఎస్, నవభారత్, లాంటి పరిశ్రమలు ఉన్నాయి. జిల్లాలో సైతం అనేక పరిశ్రమలు ఉండడంతో జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువత చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని కానీ ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడో శ్రీస్తుపూర్వం పరిశ్రమలు పెట్టుకునేందుకు మాత్రమే స్థలాలు కేటాయించారు 20 ఏళ్లలో నిరుద్యోగ యువతకు పరిశ్రమలు పెట్టుకునేందుకు ఎక్కడా స్థలాలు కేటాయించకపోవడం తో చిన్న తరహా పరిశ్రమలు ప్రభుత్వ సహాయంతో పెట్టాలనుకునే వారు సైతం పెట్టుకోలేకపోతున్నారని ఆయనే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం నిరుద్యోగ యువతకు అప్పుడప్పుడు దరఖాస్తు చేసుకున్న వాళ్లను సైతం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే నిరుద్యోగ యువత కోసం ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వారికి ట్రైనింగ్ లు ఇప్పించి పరిశ్రమలకు స్థలాలు కేటాయించేలా కృషి చేయాలని ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# ఛాంపియన్షిప్ సాధించిన దీక్షిత్‌ని అభినందించిన జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్



కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: ఈ నెల 11, 12 తేదీల్లో రామంతాపూర్ హైదరాబాదులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జరిగినటువంటి స్టేట్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రుద్రంపూర్ పాలిటెక్నిక్‌లో ప్రథమ సంవత్సరం చదువుతున్న జరుపుల దీక్షిత్ పతకాలు సాధించాడు. అథ్లెటిక్స్ విభాగంలో పాల్గొని 100మి, 200మి లాంగ్ జంప్ లో మూడు బంగారు పతకాలు, డిస్కస్ త్రో లో, 400మి లో రెండు రజత పతకాలు సాధించి ఛాంపియన్షిప్ సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పతకాలు అందించి అభినందిస్తూ క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని చెప్పటం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎం టి ఓ సుధాకర్ రావు, కళాశాల పీడీ క్రిష్ణ, జాతీయ క్రీడాకారులు ఎండి బాబ్జి, అమిత్, కోచ్ డి. సుష్మ భాయ్ మల్లికార్జున్ రావు న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ సభ్యులు నాగరాజు,శ్రీనివాస్, వేణు, నరేష్ అభినందనలు తెలియజేశారు

# నేడు సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ జయంతి

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: బంజారాల ఉద్ధరణకు శాఖాహారిగా, బ్రహ్మచారిగా, సంఘసంస్కర్తగా, ఆధ్యాత్మిక గురువుగా ఎన్నో బోధనలతో బంజారాల మనోధైర్యాన్ని పెంచిన సద్గురు సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని శనివారం జరుపుకోవడం జరుగుతుందని ఈ వేడుకలను అందరూ విజయవంతం చేయాలనిమండలం బిజెపి అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పిలుపునిచ్చారు.జగదాంబ మాత అనుగ్రహంతో శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిలో 15 ఫిబ్రవరి, 1739లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని గుత్తిలో జన్మించారన్నారు. బంజారాలలో , పరివర్తన, సంస్కరణకు తను ఒక ప్రయోగశాలగా మారి, బంజారాల ఉన్నతికి తన జీవితాన్ని జాతికి అంకితం చేసారు. త్యాగధనులైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్యదైవంగా సద్గురు సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ గా దేశంలోని 12 కోట్లు, విదేశాల లోని బంజారాలచే నిత్యం భోగ్‌భండారోతోపూజించబడుతు న్నాడన్నారు.

# ఏరియా వర్క్‌షాప్‌లో ఉన్న సమస్యలపై ఐఎన్‌టీయూసీ వినతి



రుద్రంపూర్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌లో ఐఎన్టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్‌పాషా ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ సమక్షంలో వర్క్‌షాప్, డి.జి.యం,(ఈ ఎం) టీ.శ్రీకాంత్‌కు వర్క్ షాప్‌లో ఉన్న సమస్యలపై ఐఎన్టియుసి నాయకులు, వర్క్ షాప్ ఉద్యోగులతో కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది, ముఖ్యంగా సింగరేణి వ్యాప్తంగా కొత్తగూడెం ఏరియా అత్యధిక ఉత్పత్తి సాధించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు సత్తుపల్లి లో బ్రేక్డౌన్స్ అయినప్పుడు ఏరియా వర్క్ షాప్ నుండి సత్తుపల్లికి వెళ్లడానికి పూల్ వెహికల్ ఏర్పాటు చేయాలని, వర్షాకాలం లో అవుట్ డోర్లో పనిచేసే ఎలక్ట్రిషన్స్, ఫిట్టర్స్, మోటార్ వెహికిల్ డ్రైవర్స్, జనరల్ మజ్దూర్స్‌కు రేన్ కోట్ విడివిడిగా ఉండే విధంగా ప్యాంట్, జర్కిన్ ఇచ్చే విధంగా చూడాలి, ఉద్యోగులకు రిటైర్డ్‌కి సంవత్సరం ముందు ఇంటిమేషన్ లెటర్ ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు సంబంధించిన సీ.ఎం.పి.ఎఫ్, స్లిప్పులను అప్డేట్ చేసి ఆన్లైన్ సాప్ సిస్టంలో చూసుకునే విధంగా ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు రావలసిన సర్వీసు లింక్ ప్రమోషన్స్‌కు సంబంధించిన ఇంక్రిమెంట్లను త్వరగా ఇప్పించే విధంగా చూడాలని, సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగులకు కలర్ కోడ్ మార్చి ఇచ్చిన కొత్త డ్రెస్ ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులకు ఇవ్వాలని, వర్క్ షాప్ ఉద్యోగులందరికీ ఇచ్చే క్లాత్, షూ ఎండకి కాళ్లలో మంటలు పుడుతున్నాయి, అలాగే బాటమ్ గ్రిప్ లబ్బర్ ఉండడం వ ల్ల ఆయిల్, గ్రీస్‌లలోనే వర్క్ చేయాలి, కావున జారీ కింద పడే ఆస్కారం ఉన్నందున వర్క్ షాప్ ఉద్యోగులందరికీ లెదర్ షూ ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులకు ప్రతి సెక్షన్ నందు ప్లేడే లు పెంచాలని అడగడం జరిగింది, అలాగే ప్రొడక్షన్ తో లింకు ఉ న్న ఏరియా వర్క్ షాప్ నందు ఇన్సెంటివ్ మరియు గిఫ్ట్ మరియు స్వీట్స్ ఇచ్చే విధంగా చూడాలని కోరడమైనది, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష, బ్రాంచ్ సెక్రెటరీ ఎం.అశోక్, అసిస్టెంట్ సెక్రటరీ జయరాజ్, చందులాల్, ఆర్గనైజ్ సెక్రెటరీ వెంకటస్వామి, ఐయన్టీయుసి నాయకులు కోటేశ్వరావు, యాకుబుద్దీన్, బాబుదిన్,సముద్రాల శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, జయరాజ్ ,కొప్పుల కుమార్, తిరుపతి, హనీఫ్, బెల్లంకొండ, అథర్, జడల చంద్రశేఖర్, సార సమ్మయ్య, కాజా పాషా, శ్రీనివాస్, అజ్గర్ అలీ, అల్తాఫ్, కృష్ణ, రవికుమార్, శ్రీకాంత్ శర్మ, నరేష్, వెంకటేశ్వర్లు, సత్యశివరాం, నాయకులు, ఉద్యోగులు,మిత్రులు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలామ్ కళాశాలకు నాక్ బి గ్రేడ్



కొత్తగూడెం/సుజాతనగర్, - ప్రభాతవార్త: బెంగుళూరు లోని నాక్ కేంద్ర కార్యాలయం వారు గురువారం నాడు విడుదల చేసిన ఫలితాలలో మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్ కలామ్ ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ బి++ గుర్తింపు సాధించిందని కళాశాల ఛైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం నాడు కళాశాల నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... గత కొన్ని రోజుల క్రితం నాక్ బృందం కళాశాలను పర్యటించి కళాశాలలో వసతులు నాణ్యత ప్రమాణాలు సాధించిన ప్రగతి, అధ్యాపకులు విద్యార్థులు సాధించిన ప్రగతి తదితర అంశాలను పరిశీలించి కళాశాలకు నాక్ బృందం నాలుగు పాయింట్లు గాను 2.92 సిజిపిఏతో బి++ గ్రేడ్ 5 సంవత్సరాల కాలానికి చెల్లుబాటు అయ్యేలా గుర్తింపును ఇచ్చారన్నారు. కళాశాల నందు రానున్న రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నాక్ గుర్తింపు వచ్చేందుకు కృషి చేసిన సిబ్బందిని, విద్యార్థిని,విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయాకర్,నాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,రమేష్, శ్రీకాంత్, సైదయ్య,బాబురావు,లక్ష్మతి, చిరంజీవి, హెచ్ఓడీలు మునీర్, కృష్ణమోహన్, రవికిరణ్, వినోద్ అయూబ్,అంబిక, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ ఆలయం స్థలంపై వివాదం

**-ఆలయంలోకి వెళ్లకుండా మాజీ ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు**

**-గేటుకు తాళం వేసిన పోలీసులు**



*మహబూబాబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:*
మహబూబాబాద్ పట్టణ శివారు అనంతారం రోడ్‌లో ఉన్న సేవాలాల్ ఆలయంపై కొంతమంది కాంగ్రెస్ గుండాలు రాజకీయం చేస్తున్నారని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆరోపించారు. శుక్రవారం ఆలయం సమీపంలో ఉన్న తమ ఇంట్లో ఉండగా మా కుటుంబ సభ్యులపై పోలీసులు దౌర్జన్యం చేసి బయటకు పంపారని మండిపడ్డారు. గత రెండు రోజుల క్రితం కొంతమంది కాంగ్రెస్ గుండాలు గేటు లోపలికి వెళ్లి సమీపంలో ఉన్న గుట్టకు నిప్పు పెట్టారని ఫైర్ ఇంజన్‌ను పిలిపించి మంటలను ఆర్పించామన్నారు. కొంతమంది వ్యక్తులు రెచ్చగొడితే శంకర్ నాయక్ బెదిరే వ్యక్తి కాదని ఘాటుగా సమాదానం ఇచ్చారు. సేవాలాల్ మహారాజ్ గుడి భారతదేశంలో ఆంధ్రలోని గుత్తిలో ఉందని దానికి దీటుగా తెలంగాణలోని మహబూబాబాద్‌లో నిర్మాణం చేపట్టామని ఇంకా నిర్మాణ దశలోనే ఉందని ఇది నా సొంత ఖర్చులతో ఆలయాన్ని నిర్మిస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. మా ఇంట్లోకి మేము వెళ్లడానికి అభ్యంతరం ఎంటని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దంపతులను పోలీస్, రెవెన్యూ అధికారులు లోపలికి అనుమతించక పోవడంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సేవాలాల్ ఆలయం పోలీస్ వలయంలో ఉంది. అదేవిధంగా నిన్న మల్యాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని మాట్లాడారని, హార్టికల్చర్ కళాశాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మాట్లాడే ముందు ఒకసారి ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి అడ్డుఅదుపు లేకుండా ఇష్టారీతిలో నాయకులు వ్యవహరిస్తు న్నారని మండిపడ్డారు. ఆలయాలపై, శవాలపై రాజకీయాలు చేయకూడదని హితవు పలికారు. తనను కావాలని రెచ్చకొట్టే విధంగా వ్యవహరిస్తే పరిస్థితి సీరియస్‌గా ఉంటదని హెచ్చరించారు. నేడు, రేపు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు.

## కుల,మతాంతర వివాహాలను ప్రొత్సహించాలి

*మహబూబాబాద్ టౌన్,ఫిబవరి14,ప్రభాతవార్త:*



కుల, మతాంతర వివాహాల ను ప్రొత్సహించి అట్టి వివాహాలు చేసుకున్న వారికి అండగా ఉండాలని గిరిజన సామాజిక చైతన్య వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో దుడ్డెల రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్‌తో కలసి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా భారతదేశంలో కుల వ్యవస్థ పెరుకపోయిందని ఇది క్యాన్సర్ కంటే ప్రమాధకరంగా మారిందని అన్నారు. కులాంతర, మతాంతర వివాహాలను ప్రొత్సహించాలని రాజ్యాంగమే పెర్కొందని గుర్తుచేశారు. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు బాటలు వేస్తాయని పెర్కొన్నారు. భారతదేశంలో కుల నిర్మూలన జరుగాలని, మతం కంటే మానవత్వం గొప్పదై ఉండాలని, కుల దృహంకార హత్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులను నిలదీయాలన్నారు. మనషులంతా ఒక్కటే అనే భావనకు దొహదపడే కులాంతర, మతాంతర ప్రేమ వివాహాలను ప్రొత్సహిస్తూ ప్రత్యేక చట్టం చేయాలన్నారు. అనంతరం కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మందుల మహేందర్, చీపిరి యాకయ్య, యాకుబ్, ప్రశాంత్, సురేష్, ఎల్లయ్య, నాగరాజు, గణేష్, వెంకటేశ్వర్లు, వివాహా జంటలు: ముత్యం బాలకృష్ణ-అశ్విని, రాజేందర్-రాధిక, శ్రావణ్‌కుమార్-మనీషా, అశోక్-అనూష, వంశీ-సన పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**-మరిపెడ సిఐ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్**

*మరిపెడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:*
అక్రమ ఇసుక రవాణాపై జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఉక్కుపాదం మోపుతున్నట్లు మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో వారు మాట్లాడుతూ మరిపెడ సర్కిల్ పరిధిలోని ప్రజలు అక్రమ వ్యాపారాలు ఇసుక, నల్లబెల్లం, రేషన్ బియ్యం, గంజాయి, నాటుసారాయి లాంటి వ్యాపారాలు చేస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎలాంటి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. గ్రామాలతో పాటు తండాలలో ఎవరైనా అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తుంటే అట్టి సమాచారాన్ని పోలీస్‌స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సిఐ వెంట ఎస్సైలు బొలగాని సతీష్, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## వేసవిలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి



*బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:*
ప్రస్తుత వేసవిలో నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరు అందించాలని డిఆర్‌డివో మధుసూదన్‌రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని చర్లపల్లి, ఇర్సులాపురం, కోటగడ్డ, కొత్తపేట, సంతులాల్‌పోడు గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు రాని బ్యాగ్‌లలో మళ్లీ గింజలు నాటాలన్నారు. ఎదుగుతున్న మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. షెడ్ నెట్ త్వరగా వేయాలన్నారు. ఏపివో నరేష్, టిఏ శేఖర్, రమేష్, హఫీజ్, మంజుల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం అభినందనీయం

*గార్ల, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:*



జైభీమ్ యూత్ ఆద్వర్యంలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేయడం అభినందనీయమని ఎస్సై షేక్ రియాజ్‌పాష అన్నారు. మండల పరిధి జీవంచిపల్లిలో జైభీమ్ యూత్ ఆద్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జైభీం యూత్‌తో కలిసి శిభిరాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు సమాజ సేవలో యువత, సేవసంఘాలు ముందుకు వచ్చి సమాజ అభివృద్దిలో తమవంతు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్‌లో యూత్ ఆద్వర్యంలో సమాజం సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని కోరారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు విజయశ్రీ బ్లడ్‌బ్యాంక్ సహకారంతో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈశిభిరంలో 25మంది ముందుకు వచ్చి రక్తదానం చేశారని, రక్తదానం శిభిరం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు పెద్దపంగి సాయికుమార్, చలవది రజిత, మాగి మోహన్, పిడమర్తి నాగరాజు,లకు ప్రతిఒక్కరికి జైభీంమ్ యూత్ ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు, ప్రముఖులు జిత్తు అగ్రవాల్, వజ్రం నాగేశ్వరావు, గిన్నారపు సీతారాములు, విజయబ్లడ్ బ్యాంకు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్, గ్రామస్తులు, తదితరులున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్



*ముదిగొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 14.*
ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ ఉసికల ఉపేందర్ మరియు సేవాలాల్ సభ్యుల అధ్యక్షతన శనివారం నిర్వహించబోయే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయబ్ తహశీల్దార్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ అని హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు అని అన్నారు. శనివారం సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బంజారా నాయకులు,ఉద్యోగస్తులు ముదిగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా, బంజారా నాయకులు లావూరి రాము,రామకోటి, బానోత్ కిషన్,రాములు నాయక్,బోడా హత్యా నాయక్, బానోత్ లాలు నాయక్, లావూరి సురేష్, గుగులోత్ దస్రా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

*బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:*
మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులకు పరీక్షల మెటీరియల్, జికెపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ వ్యవస్థాపకులు, సైంటిస్ట్ మోహన్ సూచన మేరకు శుక్రవారం పంపిణీ చేసినట్లు ఎంఈవో దేవేంద్ర చారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మేలు కోసం ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ 2010 నుండి పేద విద్యార్థుల కలలను నెరవేర్చడంలో నిబద్ధతో పనిచేస్తుందని తెలిపారు. టిజిటిటిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ రవీందర్ నాయక్, బిచ్చా, కిషన్, రాంజి, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

*బయ్యారం,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:*
బయ్యారం మండలకేంద్రంలో ఏపిఎం నర్సింహరావు ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో జెఆర్సి వారు ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్ శ్రీలత మాట్లాడుతూ ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, బాల్య వివాహాలు చేయడం వలన ఎదురయ్యే సమస్యల గురించి, మానవ అక్రమ రవాణా, బాలకార్మికుల వ్యవస్థ, ఫోక్సో చట్టం గురించి, టోల్ ఫ్రీ నెంబర్‌లు 1098,100గురించి వివరించారు. కమ్యూనిటి మొబిలైజర్ ఉమామహేశ్వరి, సిసిలు, వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చిపంటకు మద్ధతుధర ప్రకటించాలి

*కురవి,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:*
రైతులు పండించిన మిర్చి పంటకు మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కనీస మద్ధతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ బృందంతో కలసి కురవి శివారులోని మిర్చి కల్లాల్లో మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏకరా మిర్చి తోటకు లక్ష నుండి లక్షయాబై వేల వరకు పెట్టుబడి పెట్టి మిర్చి పంటను పండించి మార్కెట్‌కు తీసుకెళ్లగా మునుపెన్నడూ లేని విధంగా అక్కడ క్వింటాల్‌కు రూ.10 నుండి 12వేలకు కొనుగోలు చేయడంతో రైతాంగం విలవిలలాడుతున్నారన్నారు.




# ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం బ్రోచర్, క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన ఏఎస్పీ**

**విక్రాంత్‌కుమార్ సింగ్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం బ్రోచర్, క్యాలెండర్‌ను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ శుక్రవారం ఆవిష్కరించారు. ముందుగా ఏఎస్పీని ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షుడు బి.వి.రమణారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఏఎస్పీకు క్యాలెండర్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ... ఈ సంవత్సరం జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తూ వారి మన్ననలను పొందడం హర్షణీయమని కొనియాడారు. జర్నలిస్టులకు ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా తనను కలవొచ్చునని




తెలియజేశారు. అనంతరం గురువారం ఏఎస్పీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో సీనియర్ జర్నలిస్టు యర్రంశెట్టి కృష్ణపై దాడికు పాల్పడిన వ్యక్తిని శిక్షించాలని వినతిపత్రం అందజేశారు. వివరాలను అడిగి తెలుసుకున్న ఏఎస్పీ విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సోములగిరి ప్రసాద్, కోశాధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ సలహాదారులు కుప్పల నాగరాజు, మీడియా కన్వీనర్ పోకల శ్రీనివాస్, క్లబ్ సభ్యులు బందు కిరణ్, యర్రం శెట్టి కృష్ణ, కాటా సత్యం, శ్రీశ్రీ, రామకృష్ణ , స్వామి, దుర్గారెడ్డి, జగన్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు ఘనంగా నివాళులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



2019 ఫిబ్రవరి 14న జమ్మూ - శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథి పురా(అవంతిపురం సమీపంలో) కారుతో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ) సిఆర్‌పిఎఫ్ సైనికులు మరణించడంతో శుక్రవారం 6వ వర్ధంతిని పురస్కరించుకుని భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్నటువంటి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో రిటైర్డ్ ఏఎస్ఐ బైరు నరసింహారావు ఆధ్వర్యంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, నాయకులు సుబ్బయ్య చౌదరి, నాళం సత్యనారాయణ,విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, ఎస్.రాజబాబు, మురళీకృష్ణ, బందు నరసింహారావు, దాసు, ఐలయ్య, రాంబాబు, పంపన సత్యనారాయణ, పరిటాల సుబ్బారావు, బి. రాజు పాల్గొన్నారు.

## కాలనీవాసులు కమిటీలను వేసుకోవాలి

**-దొంగతనాల నియంత్రణకు సహకరించాలి**

**-ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏఎస్పీ కార్యాలయం నందు అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీ వాసులను పిలిచి అక్కడ నివసించు మిగతా ప్రజలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ... ఈ మధ్యకాలంలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించాలంటే మీరు కాలనీలలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా సిసి కెమెరాలు ప్రతి వీధి కార్నర్లల వద్ద ఏర్పాటు చేసుకొవాలి, అపరిచిత వ్యక్తులు కల్పించినట్లయితే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. దొంగతనాల నియంత్రణలో మీ అందరి సహాయ సహకారాలు అందించాలని, అలాగే సైబర్ నేరాల గురించి, గంజాయి ఇతరత్రా మాదక ద్రవ్యాల గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో భద్రాచలం సీఐ బరపాటి రమేష్, పోలీసు సిబ్బంది, అయ్యప్ప కాలనీ వాసులు, రెవెన్యూ కాలనీవాసులు పాల్గొన్నారు.



## క్రీడలు దేహధారుడ్యానికి కీలకం

**-సారపాకలో అట్టహాసంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**

**-మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్**

*సారపాక, ప్రభాతవార్త :*




క్రీడలు దేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయని సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా 2025 సూపర్ -8 క్రికెట్ టోర్నమెంట్‌ను సారపాకలోని రాజీవ్‌నగర్ క్రికెట్ గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చందునాయక్ మాట్లాడుతూ ... డిగ్రీలతో పనిలేకుండా యువతను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. సమాజంలో ఇప్పుడు యువకుల సాంద్రత ఎక్కువగా ఉందని, కావున యువత చెడు మార్గాల్లో ప్రయాణించకుండా ఉండడానికి ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. బూర్గంపహాడ్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ సూపర్ -8 (2025)కు విశేష ఆదరణతో యువకులు పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఎందరో మట్టిలో మాణిక్యాలు గ్రామీణ ప్రాంతాల నుంచి ఆటల్లో రాణించి రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలను సాధిస్తున్నారని, మనకు భద్రాచలానికి చెందిన గొంగిడి త్రిష ప్రపంచ స్థాయిలో మహిళా టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభను చాటి భద్రాచలం, ఈ జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిందని అన్నారు. ఈ టోర్నమెంట్‌కు మొదటి బహుమతి ధరావత్ చందునాయక్, రెండవ బహుమతి పాకాల దుర్గాప్రసాద్ అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ సారపాక కమిటీ సభ్యులు గుగులోత్ రాంబాబు, సునావత్ నరేష్, చంద్ర, శంకర్, రంజిత్, ఏసు, చందర్, రఘు, విక్రమ్, గ్రామపెద్దలు, భర్మావత్ కిషన్, రాంబాబులు నిర్వహించారు.

## పాఠశాల సముదాయపు బాలమేళా

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

జడ్పీహెచ్ఎస్ పర్ణశాల స్కూల్ కాంప్లెక్స్ స్థాయి బాలమేళాను శుక్రవారం ఎంపీయూపీఎస్ చిన్నబండిరేవు నందు ఎంఈఓ సమ్మయ్య ప్రారంభించారు. కాంప్లెక్స్ పరిధిలోని 24 పాఠశాలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)ను ప్రదర్శించగా ప్రథమ స్థానంలో ఎంపీయూపీఎస్ చిన్ననల్లబెల్లి, రెండవ స్థానంలో ఎంపీయూపీఎస్ చిన్నబండిరేవు, మూడవ స్థానంలో ఎంపీపీఎస్ బైరాగులపాడు పాఠశాలలు నిలవగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా 10 మంది విద్యార్థులకు మంచి టీఎల్ఎంను తయారు చేసినందుకు గాను బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బెక్కంటి శ్రీనివాసరావు, ఏ.జే.ప్రభాకర్, వేముల శ్రీను, ఏ.నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫార్మేటివ్ ఎస్సెస్మెంట్ పరిశీలన,ధ్రువీకరణ ప్రారంభం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం విద్యాశాఖ అధికారి ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఉదయం నుండి 10వ తరగతి ఫార్మేటివ్ అసెస్మెంట్ పరిశీలన, ధ్రువీకరణ ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్ణశాల, మధ్యాహ్నం ఏజీహెచ్ఎస్ గౌరారం పాఠశాలను బృందం సందర్శించి పర్యవేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు టీం లీడర్ బెక్కంటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యవేక్షణలో 10వ తరగతి అన్ని విభాగాలలో ఎఫ్ఏ 1, ఎఫ్ఏ 2, ఎఫ్ఏ 3,ఎఫ్ఏ 4 విద్యార్థులు సాధించిన మార్కుల పరిశీలన, ధ్రువీకరణ పలు అంశాలపై ఈ బృందం పరిశీలిస్తుందని, అనంతరం ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందిస్తుందని టీం లీడర్ తెలిపారు. అన్ని పాఠశాలలో బృంద పరిశీలన అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య అధ్యక్షతన ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పలు మార్గదర్శక సూచనలను ఇస్తూ, వారిని ఉత్తేజ పరిచారు. ఈ నేపథ్యంలో మార్చి 21 నుండి జరుగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే దిశగా సమిష్టి కృషి నిర్వహించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. పదో తరగతి పరీక్షల్లో 20 మార్కులు అసైన్మెంట్లకు మిగతా 80 మార్కులు పబ్లిక్ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల ద్వారా ప్రశ్నావళి ఉంటుందని టీం లీడర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ టీం నాయకుడిగా బెక్కంటి శ్రీనివాసరావు వ్యవహరించగా టీం సభ్యులుగా చిలకమర్రి శ్రీనివాసు, తోలేం శ్రీనివాసరావు, ఎం మధుసూదన్ రావు, సరోజిని, ఎస్.ఆంజనేయులు, కె శ్రీనివాసరావు, శాస్త్రి గ్రూప్ సభ్యులుగా పరిశీలన ధృవీకరణ నిర్వహించారు.

## తహసిల్దార్ చొరవతో ఫ్లెడ్ లైట్లు ఏర్పాటు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి తూరుబాక గ్రామ సమీపంలో గత కొంతకాలం క్రితం రహదారిపై ఉన్న కల్వర్టు కృంగిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ చొరవతో ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా రహదారి డైవర్షన్ నిర్మించారు. కాగా ... రాత్రి పూట ఆ రహదారి చీకటిమయంగా ఉండడంతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి స్పందించిన దుమ్ముగూడెం తహసిల్దార్ డైవర్షన్ రహదారిపై ఫ్లెడ్‌లైట్స్‌ను ఏర్పాటు చేశారు. తహసిల్దార్ తీసుకున్న ఈ చర్యలు పట్ల వాహనదారులు హర్షం ప్రకటించారు.

# సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అన్ని వసతులు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**స్టేడియం మరమ్మత్తులు, అదనపు సౌకర్యాలకు కోసం ప్రతిపాదనలు**

**సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ టెన్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై



సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుం డా సరిచూసుకో



వాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**



## విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి**

**కలెక్టరేట్లో నూతన చాంబర్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికారులు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్ క్లీన్ గా సెట్ అప్ చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కులగణ సర్వేలో మున్నూరు కాపుది తప్పుడు జనాభా లెక్క

**ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలి**

**హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయాలి**

**ఈనెల 17న కలెక్టరేట్ ప్రజావాణిలో వినతులు అందజేయాలి**

**విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు నేత ఆకుల గాంధీ**

**ఖమ్మం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో 22 శాతం ఉన్న మున్నూరుకాపు కుల జనాభాను మూడున్నర శాతం తక్కువగా చూపించడాన్ని అసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు తప్పుబట్టారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల పైచిలుగా ఉన్న తమను సర్వేలో 14 లక్షలని తక్కువగా చూపించడంపై ఆగ్రహం వ్యక్తం




చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 28లక్షలని, ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షలని చూపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే రీ సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సర్వేను వ్యతిరేకిస్తూ త్వరలో హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల జనాభతో రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే బహిరంగ సభను మున్నూరుకాపు లు విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలని, ఈనెల 17న ఆయా జిల్లా కలెక్టరేట్ లలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. జనాభా లెక్కలో తక్కువచేసి తమను చూపంచడం వల్ల రిజర్వేషన్ ప్రతిపాదికన అందించే సంక్షేమ ఫలాలు, ఉద్యోగాలు, రాజకీయ పార్టీల సీట్ల కేటాయింపులో తమకు తీవ్ర అన్యాయం జరుగనుందని ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళైన ఇప్పటికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన రిజర్వేషన్ల ప్రాతిపదిక నేటికి ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఆర్థికంగా వెనుకబడినటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు వారి సంక్షేమ ఫలాలు దూరం చేయడం బాధాకరం అన్నారు. రిజర్వేషన్ లో మాసంఖ్యను తగ్గించి, మా మాత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన ప్రభుత్వానికి భవిష్యత్ లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య, పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ మారిశెట్టి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మానుకోట సత్యనారాయణ (మాధురి మధు) తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని లో వక్తృత్వ పోటీలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ప్రియదర్శిని మహిళల కళాశాలలో మహిళా సాధికారతలో విద్యార్థుల పాత్రపై వక్తృత్వ పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ కవయిత్రి,



స్వాతంత్ర్య సమరయోధురాలు, కార్యకర్త, వక్త నిర్వాహకురాలు అయిన సరోజిని నాయుడు జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకవడం సంతోషదాయకమని అన్నారు . సరోజిని నాయుడు తన వక్తృత్వ నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమంలో భాగమయ్యారు. ఆమె మహిళల హక్కులు వారి సాధికారత కోసం వాదించారని. 1915 1918 మధ్య, మహిళల సామాజిక సంక్షేమం గురించి తన వక్తృత్వ నైపుణ్యాలను అందించడంలో ఆమె రాణించారని. మహిళలు తమ ఇళ్ల నుండి బయటకు వచ్చి దేశ స్వాతంత్రం కోసం పోరాడాలని ఆమె ప్రోత్సహించిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ సరోజినీ నాయుడు ఒక బాల మేధావి, స్వాతంత్ర్య సమరయోధురాలు , కవయిత్రి, ఆమెను భారత నైటింగేల్ (భారతీయ కోకిల) అని పిలుస్తారు. ఆమె భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన మొదటి భారతీయ మహిళ అని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలనుండి విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారని, పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## సింగరేణి ఉత్తమ అధికారి డీజీఎం(పర్సనల్) రమేష్‌కు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఉత్తమ అధికారి డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌ను ఏరియా వివిధ గనుల సంక్షేమ అధికారులు, మినిస్ట్రీయల్ స్టాఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికైన స్ఫూర్తితో సింగరేణి యాజమాన్యం నుంచి ఏరియా కార్మికవర్గానికి మరిన్ని సంక్షేమ ఫలాలు అదేవిధంగా సేవలు అందేలా పనిచేయాలని కోరారు. సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, ఓంకార్‌బాపు, జి.నరేష్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) సాయిశ్వేత, ఎన్.చంద్రకిరణ్, అరుణ్‌తేజ్, వంశీకృష్ణ, డిప్యూటీ సూపరింటెండెంట్ పి.లక్ష్మణరావు, మధు, రాంచందర్, ఎం.నర్సింహారావు, ఎండీ షాబుద్దీన్, అన్నివిభాగాల మినిస్ట్రీయల్‌స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వితరణ అభినందనీయం

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల వితరణ అభినందనీయమని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో సివిల్ డిపార్ట్‌మెంట్ నందు ఔట్‌సోర్సింగ్ విభాగం నందు పనిచేస్తున్న ఎం.వెంకన్న అనుకోని ప్రమాదంలో రెండుకాళ్లు ఫ్యాక్చర్ అవడంతో వారి కుటుంబఅవసరాల నిమిత్తం సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఉద్యోగులు, ఫీల్డ్‌స్టాఫ్, కాంట్రాక్టర్ తమ వంతు సహాయంగా రూ.24,500 ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇదేవిధంగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీవైఎస్ఈ బీవీవీఎన్ పాత్రుడు, ఈఈ డీవీఎస్ఎన్ ప్రవీణ్, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామం మినీమేడారం జాతర నందు శుక్రవారం తెలంగాణ గవర్నమెంట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు దిగాడ్‌థెరిస్సా మహిళామండలి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు మేనేజర్ వి.సాగర్‌రెడ్డి, జీఎన్ఎం రాణి, నాగభూషణం, సుజాత, ఉషా, రజిని, జయలక్ష్మి, ప్రభావతి, కుమారి, నాగేంద్ర, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## టీయూసీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**- జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



ఈ నెల 16న కొత్తగూడెంలో జరిగే టీయూసీఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం కార్మికులను కట్టుబానిసలుగా తయారుచేయడానికి ప్రయత్నం చేస్తుందని, ఐక్యపోరాటాలతో అడ్డుకోవాలని అన్నారు. భవిష్యత్ కార్యక్రమాలను, పోరాటాలను రూపొందించుకొనుటకు ఈ నెల 16న కొత్తగూడెంలో టీయూసీఐ జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని, మహాసభలో కార్మికవర్గం అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బి.వెంకటేశ్వర్లు, ఎం.రాజేందర్, నర్సింహారావు, లక్ష్మినారాయణ, దుర్గయ్య, భరత్, రాఘవులు, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- మున్సిపల్ కమిషనర్‌కు టీయూసీఐ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



మణుగూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న మంచినీటి సరఫరా కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రనాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేందర్, భరత్, వెంకటనారాయణ, రాఘవులు, జి.వెంకటేశ్వర్లు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**- మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



ఈ నెల 15న అశ్వాపురం మండలం డీసీసీబీ బ్యాంకు వెనుకభాగంలో ఉన్న మినీసేవాఘాట్ నందు బంజారాల కులదైవం శ్రీ సద్గురు సంత్‌సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను పినపాక నియోజకవర్గ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గస్థాయి ఉత్సవాలు నిర్వహించుటకు రాష్ట్రప్రభుత్వం రూ.74వేల నిధులు మంజూరుచేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని అశ్వాపురంలో నిర్వహించడం జరుగుతుందని, ఉత్సవాల్లో బంజారా యువత, కుటుంబాలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఖాతాలు ఇవ్వాలి

**- మణుగూరు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్‌కు ఐఎఫ్‌టీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అన్నివిభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో నూతన ఖాతాలు ఇవ్వాలని, సాదారణ మరణాలకు, బయటి ప్రమాదాలకు కూడా భీమాపథకం వర్తింపజేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ సీహెచ్ సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిలోయ బొగ్గుగని కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్‌పాష, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, దుర్గం ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 14.*



అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో రాత్రి 8 గంటల సమయంలో పూస వెంకటేష్ కుటుంబ సభ్యులు ఎవరు లేని సమయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న తాసిల్దార్ నరేష్ ఘటన స్థలానికి చేరుకున్నారు.వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలు వ్యాప్తి చెందకుండా నిలువరించారు.ఘటన సమయంలో ఇంటి లోపల ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. ఉన్న ఒక్క నివాస ఆధారం కోల్పోవడంతో బాధితులు ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అక్రమంగా ఇసుక తోలకాల జరిపితే కఠిన చర్యలు

**తాసిల్దార్ అద్దంకి నరేష్**

*పినపాక ప్రభాత వార్త ఫిబ్రవరి 14.*



మండల వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు లేకుండా వాగులు, వంకలు,గోదావరి ల నుంచి ఇసుకను తోలితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అద్దంకి నరేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మండల కేంద్రంలో గల తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలో కొందరు ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ లో రెవిన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ పెట్టినట్లు తెలిపారు.ఎవ్వరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఇసుకతోలకాలు చేపడితే అట్టి వాహనాలను సీజ్ చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ప్రతి ఇసుక ర్యాంపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపినారు.రెవెన్యూ, పోలీస్ సిబ్బంది 24/7 తనిఖీలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, రెవిన్యూ సిబ్బంది రోషయ్య,సురేష్ పాల్గొన్నారు.

# ఆదాయ పన్ను ఎగవేతకు కుట్రలు..

## ఫేక్ డాక్యుమెంట్స్ తో ఉపాధ్యాయుల కనికట్టు.. డిడిఓ లతో డీల్..

*ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి భవిష్యత్ తరాలను మంచిగా తయారు చేయాల్సి న ఉపాధ్యాయులు, కొంతమంది అధికారులు అడ్డదారులు తొక్కుతున్నారు.. దారిలో కనిపిస్తే చేతులెత్తి మొక్కే స్థాయి నుండి కొంతమంది టీచర్లను, శాఖల అధికారులను చూస్తే ఈసడించుకునే స్థితి రావడం బాధాకరం.. క్రమశిక్షణతో మెలగాలని ప్రధానంగా బడుల్లో పాఠాలు చెబుతున్న వారు పూర్తిగా క్రమశిక్షణ తప్పుతున్నారు.. ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించాల్సి న డబ్బులను చెల్లించకుండా ఫేక్ డాక్యుమెంట్లను సమర్పించి బురిడీ కొట్టిస్తున్నారు. వారికి వస్తున్న నెలవారీ వేతనాలపై ఆదాయ పన్నులను తగ్గించుకునేందుకు తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నారు. దీనంతటికీ డిడివోలే ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. కాసులకు కక్కుర్తి పడుతున్న కొంతమంది డిడిఓ లు ఆ ఉపాధ్యాయులతో పాటు పలు శాఖల అధికారులు



కుమ్మక్కవుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండిపడుతున్నది. ఇల్లందు సబ్ ట్రెజరీ కార్యాలయ పరిధిలోని పలు శాఖల డిడి ఓలు తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నారు. ఆదాయ పన్ను చెల్లించాల్సి న కొంతమంది ఉపాధ్యాయులు, అధికారులు అనేక తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించి డ్రాయింగ్ ఆఫీసర్లకు అందిస్తున్నారు. ఆ డాక్యుమెంట్లను సంబంధిత ఆఫీసర్లు సరిగా పరిశీలించి ఎస్ టి ఓ ఆఫీస్ లో సమర్పించాల్సి ఉంది. కానీ ఒక్కో ఉపాధ్యాయుడు, అధికారి నుండి సుమారు పదివేల రూపాయల వరకు తీసుకుంటూ తప్పుడు లెక్కలను రికార్డ్ చేస్తున్నారని తెలుస్తున్నది. చట్టంలోని కొన్ని లోసుగులను ఆసరా చేసుకుని దర్జాగా తప్పుడు డాక్యుమెంట్లను ఎస్ టి ఓ కార్యాలయాల్లో అందిస్తున్నారు. విచిత్రం ఏమిటంటే ఎస్టిఓ కార్యాలయంలో ఆ పత్రాలను పరిశీలించి లెక్కలు సరిగా ఉన్నాయో లేదో చూస్తున్నారు తప్ప అవి నకిలీ పత్రాలు అవునా కాదా అనే విషయం తేల్చే పరిస్థితులు లేవు. సరిగ్గా ఈ అవకాశాన్ని కొంతమంది డిడిఓ లు, ఉపాధ్యాయులు, అధికారులు వినియోగించుకుంటున్నారు. తాము ఏది సమర్పిస్తే అదే సరైనట్లుగా ఎస్ టి ఓ కార్యాలయాల్లో నమోదు చేయాల్సిందే తప్ప వారికి ఇంకో అవకాశం లేదని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అందుకే గత కొన్నేళ్లుగా పెద్ద ఎత్తున ఇదంతా కొనసాగుతున్నదని నిజాయితీ కలిగిన పలువురు ఆవేదన చెందుతున్నారు.

పరిశీలన వరకే తన పని: ఎస్ టిఓ కృష్ణారావు డ్రాయింగ్ అధికారులు తనకు సమర్పించిన ఫామ్ 16 ప్రకారం ఆదాయ, ఇతర పన్నులకు సంబంధించిన లెక్కలను సరిపోల్చి చూసి బిల్లులను రూపొందిస్తాం. అవి తప్పుడు పత్రాలు అవునా కాదా అనే విషయం విషయం నేను తేల్చలేను. పరిశీలన సమయంలో అనుమానం వస్తే ఆ పని ఆదాయ పన్ను శాఖ చూసుకుంటుంది. ఒకవేళ ఎవరైనా తప్పు చేస్తే దానికి డిడి ఓ లతో పాటుగా వ్యక్తి గతంగా ఉపాధ్యాయులు, అధికారులు పూర్తిగా బాధ్యులవుతారు. మా కార్యాలయంలో తప్పుడు వ్యవహారాలకు చోటు లేదు.

# సామరస్యంగా పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచన..

## లేనిపక్షంలో భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరిక..

*ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*

పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న వివాదాస్పద సమాధుల స్థలాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం పరిశీలించారు. ముస్లిం, క్రిస్టియన్ వర్గాల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మా పూర్వీకుల నుండి ఈ భూమి తమదేనని, దానికి సంబంధించిన కాగితాలు ఉన్నాయని ముస్లిం వర్గీయులు తెలిపారు. కాగా గత 50 ఏళ్ల నుండి ఈ స్థలంలో మా కుటుంబీకులు చనిపోతే ఇక్కడే సమాధి చేస్తున్నామని క్రిస్టియన్ వర్గాలు



తెలిపాయి. అయితే రాత్రికి రాత్రే సమాధులను జెసిబి తో తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ కొంత భూమిని పట్టణానికి చెందిన ఓ చికెన్ షాప్ యజమానికి ముస్లిం వర్గీయులు అమ్ముకున్నారన్నారు. ఆ చికెన్ షాప్ యజమాని తోపాటు కొంతమంది వ్యక్తుల ప్రోత్బలంతో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని ఆరోపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఈ భూమి ఎవరికి సంబంధించిందో అధికారులు తేల్చకుండానే సమాధులను కూల్చడం, ప్రహరీ గోడ నిర్మించడం తప్పు కాదా అని ముస్లిం వర్గీయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నితమైన విషయాలలో ఈ విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ఇరువర్గాలు సామరస్యంగా సమస్యని పరిష్కరించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. మీ ఇరువర్గాల వలన అధికారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కోట రవికుమార్, సీఐ బత్తుల సత్యనారాయణ ఎస్ఐలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# చిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయతీ కోటన్న నగలర్ నిర్వహించిన గ్రూప్ మీటింగ్లో మాట్లాడారు. హామీల అమలుకై ఈ నెల 20న చలో హైదరాబాద్ తరలి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై 14 నెలలు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వెంటనే ఇల్లులేని పేదలందరికీ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. షరతులు లేకుండా



రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా15 వేలు, కళ్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం కలిపి ఇవ్వాలన్నారు. ఇవేకాక 420 హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి వాటి ఊసెత్తడం లేదన్నారు. రోజుకో పార్టీలు మారే దొంగలను పార్టీలో చేర్చుకోవడంలో ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పంటలు సరిగా పండక పెట్టుబడులు రాక అప్పుల పాలవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా సంపదను లూటీ చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందన్నారు. వెంటనే ఇచ్చిన హామీల అమలుకై ఆరు గ్యారెంటీలను తక్షణం అమలు చేసే వరకు ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఇందుకోసం ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ గ్రూప్ మీటింగుకు ముందు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, నాయకులు పూణెం కోటన్న, బొర్రా బిక్షం, పూనెం రాంబాబు, బొర్రక్క తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బిజిగిరి షరీఫ్ లో షబే బరాత్ వేడుకలు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్ హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో గురువారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఏ బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మహాసభను జయప్రదం చేయాలి




*గుండాల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ గుండాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో, ఈనెల 16న కొత్తగూడెం లో జరుగు టి యు సి ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం పెట్రోల్ బంక్ ఆటో అడ్డ వద్ద ప్రచారం నిర్వహించారు. అనంతరం గుండాల ఏరియా అధ్యక్షలు గడ్డం, రమేష్, కార్యదర్శులు, కొమరం, శాంతయ్య,పాల్గొని మాట్లాడుతూ మహాసభను జయప్రదం చేయాలని గుండాల ఏరియా పరిధిలో పని చేస్తున్న అసంఘటిత కార్మికు లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, కోడూరి జగన్, మొక్క నరి, పెండేకట్ల రాంబాబు, రమేష్, గడ్డం సుధాకర్, పాయం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..



*ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*

మండలంలోని రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో మాట్లాడుతూ అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను పరిశీలించారు. ఇంకా పరిష్కరించాల్సి న సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. విద్యార్థులు చదువుతున్న తీరును, టీచర్లు పాటలు చెబుతున్న విధానం తదితర విషయాలపై విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. హాస్టల్, పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్టల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇల్లందు తహసిల్దార్ రవికుమార్, వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు..

*ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:*

రంగారెడ్డి జిల్లా మహిళా న్యాయమూర్తిపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ ఘటన న్యాయ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. న్యాయమూర్తిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకొని న్యాయమూర్తులకు భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# యంత్రాల వినియోగాన్ని పెంచి

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలి...

### - సింగరేణి సీఎండీ బలరాం



రుద్రంపూర్, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:

యంత్రాల వినియోగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం సంస్థ డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణ, డైరెక్టర్ ఆపరేషన్స్ సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లుతో కలిసి సీఎండీ భూపాలపల్లి గనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమ కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే గనులలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో ఛైర్మన్ మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ కూడా పనిలో అలసత్వాన్ని వదిలి ఉత్సహంగా పని చేయాలని, విధులకు గైర్హాజరు కావడం వలన సంస్థకు అలాగే వారి కుటుంబాలకు కూడా నష్టం జరుగుతుందని తెలిపారు. మీకు కావలసిన అన్ని వనరులు పరికరాలు యసి డి యల్ లు శాంక్షన్ చేస్తాంఆబ్సెంటిజం ఉండకూడదు. ఆసుపత్రుల అడ్మినిస్ట్రేషన్ కు మిలిటరీ డాక్టర్ ను నియమిస్తాం. సంస్థలో మహిళా ఉద్యోగులు పెరుగుతున్న సందర్భంగా వారికి కావలసిన అన్ని ఏర్పాట్లను సంస్థ చేస్తుందని, అలాగే మహిళా ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకతకు కృషి చేయాలని, వారు వివిధ కేటగిరీల ఉద్యోగాలను చేస్తూ ఉండాలని, భూగర్భంలో కూడా దిగి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకు తోడ్పడాలని సూచించారు. సంస్థలో చేరిన మహిళలకు ఇ.పి ఆపరేటర్లుగా వెళ్లడానికి అవకాశం ఉందని దానిని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గనులలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించే దిశగా పని చేయాలని, గనిలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడటం జరిగింది. అలాగే ఏటీకే 1, కేవీకే ఓసీ 2, కేటీకే 6 ఇంక్లైన్, సింగరేణి హై స్కూల్, కేటీకే 8 ఇంక్లైన్ ను సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, మనోహర్, జీఎం( యు జి మైన్స్) రఘునాథ రెడ్డి, కవీంద్ర, వెంకటరామరెడ్డి, ఏజెంట్ కేటీకే 1 గ్రూప్ వెంకటరమణ, కేటీకే 5 మేనేజర్ జాకీర్ హుస్సేన్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ శి.రాజేందర్‌తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల నిరసన




కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

5 రోజుల బ్యాంకింగ్, బ్యాంక్ సిబ్బంది నియామకాలు, ఐడీబీఐ ప్రైవేటీకరణ నిలిపివేయాలని, బ్యాంక్ స్టాఫ్‌కు భద్రత కల్పించాలని, నూతన పెన్షన్ రద్దు చేయాలని కోరుతూ కొత్తగూడెం ఎస్‌బీఐరీజనల్ కార్యాలయం ఎదుట ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్, స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ... యునైటెడ్ ఫోరం బ్యాంక్ పిలుపు మేరకు మార్చ్ 24 ,25 తేదీల్లో సమ్మెకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో నేటి నుంచి ఎజిటేషన్ కార్యక్రమాలు ప్రారంభించినట్లు తెలిపారు. సమ్మె చేపట్టడానికి ప్రధాన కారణాలు వివరిస్తూ... ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం ఉండాలని, ఐడిబిఐ ప్రైవేటీకరణ నిలిపివేయాలని, నూతన్ పెన్షన్ రద్దు చేయాలని బ్యాంకు స్టాఫ్‌కు భద్రత కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే మార్చి 24,25 తేదీలలో దేశవ్యాప్తంగా సమ్మె చేస్తామంటూ హెచ్చరించారు. ఆఫీసర్స్ అసోసియేషన్ కొత్తగూడెం రీజినల్ సెక్రటరీ శ్రీకాంత్, అవార్డు స్టాఫ్ రీజనల్ సెక్రటరీ మల్లారెడ్డి, యుఎఫ్బి నాయకులు పవన్ కుమార్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైస్కూల్లో బిజెపి నాయకులు ప్రచారం

జూలూరుపాడు, ఫిబ్రవరి 14 - ప్రభాతవార్త:



నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి నీతి నిజాయితీకి కట్టు బడి ఉపాధ్యాయ సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసి సమస్యలు పరిష్కారం చేసిన నాయకుడు, ఇంకా ఉపాధ్యాయులకు చాలా సమస్యలు ఉన్నాయి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడు పులి సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయులను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కోరినారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, బిజెపి జిల్లా నాయకులు తెల్లం నరసింహారావు, నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల కార్యదర్శి భూక్య రమేష్, సిరిపురపు గోపాలరావు, నర్వనేని కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లు సీజ్

కమలాపూర్, ప్రభాత వార్త:

అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లను కమలాపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం కమలాపూర్ పోలీసులు మూడు ట్రాక్టర్లను మనేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను అవసరమైన అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా రవాణా చేస్తుండగా కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిపి) సూచనల మేరకు సిఐ హరికృష్ణ, పోలీసు సిబ్బంది ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్లు వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామంచ పరశురాం, రామంచ నాగరాజు, ఆకు అశోక్ లపై కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.




## మండలంలో ఎఫ్ఎ మార్కుల పర్యవేక్షణ



అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

ఈ ఏడాది మార్చిలో జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి ఎఫ్ఎ మార్కుల పర్యవేక్షణ మండలంలో శుక్రవారం జరిగింది. స్థానిక హెచ్ఎం పి హరిత, నారాయణపురం హెచ్ఎం పద్మావతి కమిటీ సభ్యులుగా 12 మందితో కూడిన రెండు బృందాలు మండల పరిధిలోని పలు పాఠశాలల్లోని ఎఫ్ఎ మార్కుల పరిశీలన కార్యక్రమ నిర్వహించారు. మండలంలోని నారాయణపురం, గుమ్మడవల్లి, స్థానిక జవహర్ విద్యాలయం, సూర్యపబ్లిక్ స్కూల్, గౌతమి స్కూల్, బిసి గురుకులాలు, అచ్యుతాపురం, భీమునిగూడెం పాఠశాలలో ఈ పర్యవేక్షణ జరిగింది. రెండు రోజుల పర్యవేక్షణలో భాగంగా మిగిలన పాఠశాలల్లో సోమవారం పర్యవేక్షన నిర్వహిస్తామని టీమ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, కట్టా శ్రీనివాసరావు, బి శాంతి, ఎం వెంకటేశ్వర్లు, బి మోహన్‌రావు, వెంకయ్య, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న బాధితులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం పరామర్శించారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే జారె దమ్మపేట మండలంలోని గండుగులపల్లికి చెందిన జారెనాగేశ్వరరావు, మొద్దులగూడెంకు చెందిన బి మారేశ్వరరావులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వైద్యులతో మాట్లాడారు. అదే విధంగా చాపరాలపల్లికి చెందిన మిరియాల లక్ష్మిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

## కల్లుగీత సహకార సంఘం అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:



అశ్వారావుపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఎలక్షన్ ఆఫీసర్ కె రమేష్ ఆధ్వర ంయలో జరిగిన కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్‌ను అధ్యక్షునిగా, కార్యదర్శిగా మోర్ల దుర్గారావు, ఉపాధ్యక్షుడిగా ఆరేపల్లి రాములను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు ఆరేపల్లి సాంబశివరావు, నాయుడు శ్రీను, ఆరేపల్లి సత్యనారాయణ, ఆరేపల్లి కొండయ్య, బుర్ర నాగరాజు, పి మురళి, బి అంజయ్య, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీకి విద్యుత్ సౌకర్యం కల్పించరూ...

### నూతన పంచాయితీ కార్యాలయం సరే! విద్యుత్ సరఫరా ఏది?

### సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేయాలి!

కారేపల్లి: ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)

లక్షలాది రూపాయల పంచాయతీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకుని ఎమ్మెల్యే చే ప్రారంభింపజేశారు ఇంతవరకు బాగానే ఉంది అసలు ట్విస్ట్ ఏంటంటే పంచాయతీ కార్యాలయ భవనానికి పూర్తిగా విద్యుత్ వైరింగ్ ఫ్యాన్ లో ఏర్పాటు పూర్తి చేశారు కానీ విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడం తో నేడు విద్యుత్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు నూతనంగా ఏర్పడిన చిన్న గ్రామపంచాయతీ కావడంతో నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న పంచాయితీకి విద్యుత్ సరఫరాకు డిడి చెల్లించేందుకు లేకపోవడంతో నేటికీ విద్యుత్ సరఫరా జరగలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తే కనీసం సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తే నైనా కొంత సమస్య పరిష్కారం అవుతుంది దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కారేపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలలో గ్రామాల అభివృద్ధి కోసం, పాలన సౌలభ్యం కోసం పంచాయతీ




కార్యాలయాల సొంత భవనాలను నిర్మించారు. సొంత భవనాలనైతే నిర్మించారు కానీ, అందులో విద్యుత్ సౌకర్యం కల్పించడం మాత్రం మరచిపోయారు. అందుకు ఉదాహరణగా భజ్యా తండ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని చెప్పుకోవచ్చు. గత సంవత్సరం జనవరి 30 వ తేదీన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా, 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించబడిన ఈ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. అయితే గ్రామపంచాయతీలో విద్యుత్కు సంబంధించిన పనులు బల్బులు అమర్చడం వంటివి చేశారు కానీ, అందులో విద్యుత్ మీటర్ పెట్టకపోవడంతో, విద్యుత్ సౌకర్యం లేక గ్రామపంచాయతీ కార్యాలయం వెలవెలబోతోంది. విద్యుత్ సౌకర్యం కోసం విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగ ఎస్టిమేషన్ వేసి, డబ్బులు చెల్లించి, డిడి తీస్తేనే విద్యుత్ మీటర్ అమరుస్తామని తేల్చి చెప్పారు. అసలే చిన్న గ్రామపంచాయతీ కావడంతో, గ్రామపంచాయతీలో నిధుల కొరత వల్ల విద్యుత్ శాఖకు డబ్బులు చెల్లించలేని స్థితి నెలకొంది. పాలనా సౌలభ్యం కొరకు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించినా, అందులో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో, ఫ్యాన్లు తిరగక, ఆటు కార్యదర్శి ఇటు వచ్చిన ప్రజలు కార్యాలయంలో గాలి లేక ఉసూరు మంటున్నారు. విద్యుత్ సౌకర్యం ఖర్చుతో కూడుకున్న పని కావడంతో, గ్రామపంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో, నిధులు లేకపోవడంతో, ఏం చేయాలో తోచని స్థితిలో పంచాయతీ కార్యదర్శి ఆ భవనంలోనే ఉసురుమంటూ తన పనులను చేసుకుంటున్నాడు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యాలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఒకవేళ విద్యుత్ సౌకర్యం కల్పించ లేకపోతే దానికి ప్రత్యామ్నాయంగా కనీసం తక్కువ ఖర్చులో పూర్తయ్యే సోలార్ సిస్టమును గాని నిర్మించాలని, గ్రామస్తులు కోరుతున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

### వైరా ఎమ్మెల్యేకు మాదారం గ్రామస్తులు వినతి



కారేపల్లి ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)

ఈ ప్రాంత రైతుల ప్రయోజనం కోసం మాధారం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కోరుతూ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు మాదారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర్ ఆ నరేష్ నాయక్ అఖిలపక్ష పార్టీ నేతలు వినతి పత్రం అందజేశారు. గత కొంతకాలంగా గ్రామాల్లో విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతున్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తరచూ విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు కలుగుతున్నట్లడంతో విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని ఎమ్మెల్యేకు తెలిపారు. విద్యుత్ సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సబ్ స్టేషన్ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మెజు రామ్మూర్తి కిలారి అప్పారావు కాసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విశాలంగా కనిపిస్తున్న వైరా మున్సిపాలిటీ రోడ్లు

### శాశ్వత నిర్మాణాలు జోలికి వెళ్లని అధికారులు

వైరా,ఫిబ్రవరి14,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ ముజామిల్ఖాన్,అ దనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాలతో మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు రోడ్డు ఇరుప్రక్కల డ్రైనేజీలు దాటి ఏర్పాటు చేసుకున్న వ్యాపార ఆక్రమణలను గత రెండు రోజులుగా మున్సిపాల్ సిబ్బందితో తొలగిస్తున్నారు. దీంతో రోడ్లు విశాలంగా కనిపించడంతో ప్రజలు అధికారులు తీరును ప్రశంసిస్తూ కలెక్టర్ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తునానరు. శుక్రవారం రోడ్ల ప్రక్కన ఉన్న ఆక్రమణలను రేకులను తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపాల్ సిబ్బంది కొనసాగించారు. ఈ ఆక్రమణ తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ సిబ్బందికి



సూచనలు ఇసూనత క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగించడం జరిగిందని, వ్యాపార నిర్వాహకులను కూడా రోడ్లు విశాలంగా ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన తెలిపారు. రోడ్లను విశాలంగా ఉండేవిధంగా చూసుకునేందుకు ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆటు వ్యాపార సముదాయాలు ఇటు ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటే ప్రజలు కూడా సంతోషంగా ఉంటారని తెలిపారు.

శాశ్వత నిర్మాణాలు జోలికి వెళ్లని అధికారులు

వైరా మున్సిపాలిటీ స్పెషలాఫీసర్ అయిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆదేశాలతో ఇరువైపులా ఈ రెండు రోడ్లకు ఇరువైపులా ఆక్రమణ తొలగిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికి అయితే కలెక్టర్ ఆదేశాలను అమలు చేయడంలో మున్సిపాలిటీ అధికారులు పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. చిరు వ్యాపారం చేసే వారిపై మున్సిపాలిటీ అధికారులు తమ ప్రతాపం చూపిస్తున్నారని రోడ్లపై ఉన్న డ్రైనేజీలు ఆక్రమించి చేపట్టిన శాశ్వత నిర్మాణాలు జోలికి మున్సిపాలిటీ అధికారులు వెళ్లకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఆక్రమణల తొలగింపులు మున్సిపాలిటీ అధికారులు ద్వంద నీతిని చూసిన స్థానికులు అడిషనల్ కలెక్టర్ ఇదే న్యాయమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అడిషనల్ కలెక్టర్ స్పందించి రోడ్లపై ఇరువైపులా నిర్మించిన శాశ్వత నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# మండలంలో విస్తరిస్తున్న జొన్న పంట

### జొన్న పంటపై ఆసక్తి కనబరుస్తున్న రైతులు

కారేపల్లి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)



సింగరేణి మండలంలో పలు ప్రాంతాలలో రైతులు జొన్న పంట సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా అనేక గ్రామాలలో ఖరీఫ్ సీజన్ తరువాత మెట్ట పంటగా జొన్న సాగుచేస్తున్నారు. వానకాలంలో సాగయ్యే జొన్న పంట ఇప్పుడు యాసంగి సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. వరిసాగు చేసినా నీరందదని రైతులు తక్కువ నీరు, తక్కువ పంట కాలం ఉండే పంటలపై దృష్టిసారించారు. రైతులు ఆరు తడి పంటల్లో భాగంగా జొన్న సాగు చేస్తున్నారు. అలాగే కొందరు వ్యాధుల దృష్ట్యా, బరువు పెరగకుండా ఉండేందుకు అన్నానికి బదులు జొన్న రొట్టెల తింటుండడంతో డిమాండ్ పెరిగింది. దీంతో పజొన్నలు, తెల్లజొన్నలకు మార్కెట్లో రేటు కూడా బాగానే ఉందని రైతులు ఆ పంటపై దృష్టి సారిస్తున్నారు. సన్న బియ్యం కంటే కూడా జొన్నల ధర ఎక్కువగా ఉంది.తక్కువ పెట్టుబడితో నీటి సమస్య లేకుండా స్వల్ప వ్యవధిలోనే జొన్న పంట దిగుబడి రావటంతో అనేక మంది రైతులు గత 30 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతాలలో జొన్న పంట విరివిగా పండేది. అలనాటి రోజులను గుర్తు చేస్తూ రైతులు ఈ పంట సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు మిర్చి, పత్తి పంటలు సాగు చేసి భారీ నష్టాలకు గురౌతున్న క్రమంలో తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందేందుకు జొన్న సాగు ఉపయోగపడుతుంది. ఇటీవల కాలంలో పంటలపై కోతుల మూక పడి నష్టాన్ని చేకూరుస్తున్న క్రమంలో ఈ జొన్న సాగు ఈ ప్రాంతాలలలో ప్రత్యేకతను సంతరించుకుంది.

## మహాశివరాత్రి జాతర సమీక్ష సమావేశం



వైరా,ఫిబ్రవరి14,(ప్రభాతవార్త):

స్నానాల లక్ష్మీపురం శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆర్డివో నర్సింహారావు అధ్యక్షతన ఈనెల26 నుండి జరుగు మహాశివరాత్రి జాతర పార్వతిపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం పనులకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మహాశివరాత్రి జాతర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరస్వతి, డిప్యూటీ తహాశీల్దార్ సురేష్బాబు, ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్, ఈవో హరిచంద్రశేఖర్, ఎంపివో జ్యోత్స్నదేవి, కార్యదర్శి ఆర్.భారతి, ఎక్సైజ్ ఆర్టిసి ఇరిగేషన్ వైద్య అధికారులు స్థానిక నాయకులు దొడానడ పుల్లయ్య, మల్లు రామకృష్ణ, నూతి వెంకటేశ్వరరావు, అడుసుమల్లి గణేష్, పొట్లపల్లి నాగేశ్వరరావు, సత్యనారాయణ, గిరగాని శ్రీనివాసరావు, నర్సింహారావు, పాల్గొన్నారు.

## పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు

వైరా,ఫిబ్రవరి14,(ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సంత బజార్లో ఉన్న నివాసం ఉంటున్న కారుకొండ రాధారుక్మిణి తమ ఇంట్లోని తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న బట్టలు చిందరవందరగా పడి ఉన్నాయని, బీరువాలో ఉన్న చెవిదిద్దులు కూడా కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉదయం తమ పాత ఇంట్లోకి వెళ్లి చూడగా సూటుకేసులో ఉన్న బట్టలు కూడా బయట పడవేసి ఉన్నాయని తెలిపారు. నేను 100 వాహనానికి ఫోన్చేయగా పోలీసులు వచ్చేలోపే మా అత్త కోరకొండ రాధమ్మ ఇంటి ఉంచి బయటకు వెళ్లిపోయిందని ఆమె పోలీసులకు తెలిపారు. మా ఇంట్లోని పొలం కాగితాల కోసం మా అత్త మా మరిది కారుకొండ నరేష్ మధ్య ఆస్తుల వివాదం కొన్ని సంవత్సరాలుగా ఉందని ఫిర్యాదుచేశారు. ఆ పొలం కాగితాల కోసం మా అత్త మా మరిది నరేష్ అతని భార్య లక్షినమ హిమజాలపై మాకు అనుమానంగా ఉందని,కావున మాకు న్యాయం చేయాలని ఆమె పోలీసులకు విన్నవించారు. ఆమె ఫిర్యాదును తీసుకున్న పోలీసులు విచారణ చేస్తామని ఆమెకు తెలిపారు.



## డిజిటల్ క్రాఫ్ సర్వే పూర్తి చేయండి....
## జిల్లా అధికారి పుల్ల య్య



సత్తుపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం యాసంగి లో రైతులు సాగు చేస్తున్నటువంటి పంటను డిజిటల్ క్రాపు సర్వే ద్వారా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య అధికారులను కోరారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో జరుగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా అధికారి డి పుల్లయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం2,42, 247 ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ ఇప్పటివరకు 99,107 ఎకరాలను పూర్తి చేయటం జరిగిందని పుల్లయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ డిజిటల్ క్రాప్ సర్వేప్రక్రియను మరింత యాగవంతంగా పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆయన సూచించారు. ఈ యాసంగి సీజన్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల పరిధిలోని రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు నిల్వలు అందుబాటులో ఉంచామని పుల్లయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ వి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి వై శ్రీనివాసరావు ఏఈఓ టి నరేష్ రైతులు పాల్గొన్నారు.

## శైలో బంకర్ నుంచి విముక్తి కల్పించండి...
## అర్థనగ్నంతో రహదారిపై రాస్తారోకో....




. సత్తుపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం సమీపంలో రైలు ద్వారా బొగ్గు రవాణా చేయడానికి ఏర్పాటు చేసిన శైలో బంకర ద్వారా నిత్యం బొగ్గు లోడింగ్ సమయంలో దుమ్ము ధూళి గ్రామంలోని ఇళ్ళ మీద, ఇళ్లలోకి చెట్లపై పడటంతో, పలు రకాల వ్యాధులు సోకి నానా అవస్థలు కు గురవుతున్నామని అంబేద్కర్ కాలనీవాసులు, బిసి కాలనీవాసులు,గత ఐదు రోజుల నుంచి నిరాహార దీక్షలు చేపట్టారు. రైలు బొగ్గు లోడింగ్ కు కిష్టారం సమీపంలో అంబేద్కర్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన శైలు బంకర్ ను తొలగించాలని లేదా మా కాలనీ వాసులకు పక్కా ఇళ్లతో పునరావాసమైన కల్పించాలని డిమాండ్ చేస్తూ శైలో బంకరసమీపంలో టెంట్ వేసుకొని బాధితులు నిరాహార దీక్ష చేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం జాతీయ ప్రధాన రహదారైన కిష్టారం గ్రామం శైలు బంకర్ సమీపంలో పై కాలనీవాసులు వినూత్న తరహాలో అర్థనగ్నంతో రోడ్డుపై బైఠాయించడంతో రోడ్డు కిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సైలో బంకర్ ను తొలగించండి,మా ప్రాణాలు కాపాడండి, పునరావాసమైన కల్పించండి అనే ప్లే కార్డులు చేతబోని నినాదాలతో రోడ్డుపై దాదాపు గంటకు పైగా బైటాయించి రాస్తారోకో చేశారు. వైజాగ్ టు హైదరాబాదు పట్టణాలకువెళ్లేప్రధాన జాతీయ రహదారి కావటం వల్ల సత్తుపల్లి వరకు మరోకవైపు మండల పాడు వరకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్కు స్తంభించింది. నివారించిన పోలీసులు: కిష్టారం సమీపంలో ప్రధాన రహదారిపై బాధితులు రాస్తారోకో చేయటంతో ట్రాఫిక్ స్తంభించడం వలన సీఐ టీ కిరణ్ తన సిబ్బందితో ప్రదేశం వద్దకు వెళ్లి బాధితులతో చర్చించి రాస్తారోకో విరమించాలని కోరడంతో, సింగరేణి అధికారులను రప్పించి మాకు స్పష్టమైన హామీ ఇవ్వాలని సింగరేణి అధికారులను పిలిపించాలని చెప్పడంతో, అందుకు సీఐ కిరణ్ అంగీకరించి తమ కార్యాలయం వద్ద మాట్లాడదాము మీలో ముఖ్యులు, సింగరేణిఅధికారులు అను పిల్ పిస్తా స్టేషన్లో మాట్లాడదాం రండి అని చెప్పటంతో ఆందోళన కారు లు రాస్తారోకో విరమించారు. ఈ మేరకు జే వి ఆర్, కిష్టారం,ప్రాజెక్టు అధికారులు ఎన్ వి ఆర్ ప్రాజెక్టు ఎంవి నరసింహారావు, సిహెచ్ పి డి జి ఎం సోమశేఖర్, ప్రాజెక్టు మేనేజర్లు నరసింహారావు బుడగం రామకృష్ణ మరి కొందరు అధికారులు, బాధితులు ముఖ్యులతో, సీఐటీ కిరణ్ స్టేషన్లో చర్చలు జరిపారు. శైలో బంకర మూలంగా దుమ్ము దూళి నివారించడానికి ఇతర దేశం నుంచి ఎంత ఖర్చైనా యంత్రాన్ని తీసుకొచ్చి దుమ్ము ధూళి సమస్యను నివారిస్తామని సింగరేణి అధికారులు తెల్పి చెప్పారు. ఈ విషయం సింగరేణి ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని పై అధికారులు బాధితులకు చెప్పడం జరిగింది.

## విద్యా విహార యాత్రలో కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



తల్లాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

పిఎం శ్రీ ఎక్స్పోజర్స్ విజిట్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం లక్నవరం, రామప్ప, వెయ్యి స్తంభాల గుడి, కాకతీయ జూ పార్క్, వరంగల్ కోట తదితర ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎం యూన్సీరాణి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక చారిత్రక సాంస్కృతిక అంశాల పట్ల ఆశక్తి, అవగాహన ఏర్పరచుకోవాలంటే ఆయా ప్రదేశాలను స్వయంగా దర్శించుకోవడం ద్వారా సులభం అవుతుందని తెలిపారు. ఈ విద్యా విహార యాత్రలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సాయిస్ఫూర్తి పాలిటెక్నికల్ విద్యార్థుల ప్రతి భ



సత్తుపల్లి ఫిబ్రవరి 14 ప్రభాత వార్త

మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల క్రీడల్లో విజేతలుగా నిలిచారు. ఈనెల 11,12 తేదీల్లో రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలు జవహర్ లాల్ నెహ్రు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల రామంతపూర్ లో నిర్వహించటం జరిగింది. జిల్లా స్థాయిలోని పదిజిల్లాల నుంచి విజయం సాధించిన జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనడం జరిగింది. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు గతంలో జిల్లా స్థాయిలో విజయం సాధించడం మరియు రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం విధితమే.. నేడు రాష్ట్రస్థాయిలో వాలీబాల్ ఫైనల్ లో అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల కోదాడపై విజయం సాధించి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ ఊటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ తమ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు గత మూడుసంవత్సరాల నుండి ఫైనల్ కు వెళ్లి రెండుసంవత్సరాలు ప్రథమ స్థానం, ఒకసారి ద్వితీయ స్థానం సాధించడం జరిగిందని తెలియజేశారు. అంతేకాకుండా తమ కళాశాల విద్యార్థులు వచ్చే నెలలో జరిగే సౌత్ జోన్ క్రీడా పోటీలకు తెలంగాణ వాలీబాల్ టీం జట్టు తరపున తమ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయంగా చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెం ట్ దాసరి. ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించిన విద్యార్థులను అభినం దిస్తూ విద్యార్థులు క్రీడలతో పాటు దేశభక్తిని కూడా పెంపొందించుకోవాలని కోరారు. మరియు సౌత్ జోన్ క్రీడా పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్: ఊటుకూరు. శేషారత్నకుమారి పాలిటెక్నిక్ కళాశాల హెచ్ ఓ ఎస్ లు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీ మెంబర్స్, సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.

## పంట ఋణాలు సకాలంలో చెల్లించండి

కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

కల్లూరు డిసిసిబి బ్యాంక్ నుండి తీసుకున్న పంట ఋణాలు సకాలంలో చెల్లించి, బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని కల్లూరు సొసైటి బ్యాంక్ మేనేజర్ ఒక ప్రకటనలో కోరారు. సకాలంలో చెల్లించిన వారికి 7%, చెల్లించిన 7%లో 3% రాయితీ వడ్డీ వర్తిస్తుందని తెలిపారు. సకాలంలో చెల్లించలేని యెడల ఋణంపై 13% వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని, అలాగే 3% రాయితీ వడ్డీని కోల్పోతారని తెలిపారు. ఇప్పటికే చెల్లించినట్లయితే దయచేసి విస్మరించాలని ఆయన కోరారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సురక్ష బీమా యోజన చెక్కు అందజేత



తల్లాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

తల్లాడ ఎస్‌బిఐ బ్యాంక్‌లో సురక్ష బీమా యోజన లైఫ్ ఇన్సూరెన్స్ చెల్లించియున్న మండల పరిధిలోని గోపాలపేట గ్రామానికి చెందిన పొన్నెబోయిన నరసింహారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ సందర్భంగా నరసింహారావు కుటుంబ సభ్యులకు ఎస్‌బిఐ సురక్ష బీమా యోజన పథకం ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ గోపగోని లింగస్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి, జీవనజ్యోతి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖాతాదారులు మెరుగైన సేవలను అందిస్తున్న తల్లాడ మేనేజర్ ఫణికుమార్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, అకౌంటెంట్ భీమరాజు, క్యాష్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, క్లర్క్ నాగరాజు, సురేష్, బోనాసి శ్రీనివాసరావు, నల్లగట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు యోగ శిక్షణ



తల్లాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం గర్భిణీ స్త్రీలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ నీలిమ, డాక్టర్ నేస్మాలు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల కోసం పరీక్షల కేంద్రం నిర్వహించి, పోషకాహారం గురించి, సహజ ప్రసవం చేయించుకోవడం వలన కలిగే ఉపయోగాల గురించి వివరించారు. శిబిరానికి హాజరైన గర్భిణీ స్త్రీలకు యోగ శిక్షణ ఇచ్చి, యోగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ భద్రమ్మ, యోగ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, ఎఎన్ఎం ఎస్. పద్మ, అరుణిమ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనను విరమించిన ఆసుపత్రి కార్మికులు

కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఆందోళన చేస్తున్న తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి కార్మికులు శుక్రవారంతో ఆందోళన విరమించారు. ఏఐటియూసి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా చేస్తుండగా స్పందించిన ప్రభుత్వం కార్మికుల వేతన బడ్జెట్ రూ. 8 కోట్లు విడుదల చేయడంతో ప్రభుత్వానికి, జిల్లా రాష్ట్ర నాయకులు తోట రామాంజనేయులు, యూసఫ్‌లకు ఈ సందర్భంగా కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల ఏఐటియూసి నాయకులు దామాల దయాకర్‌రావు, మండల ఆసుపత్రి కార్మికులు కోటేశ్వరి, రంజాన్‌బి, బి. ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించాలి



*కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి 5కిలోమీటర్ల దూరంలో గల దూరాజ్‌పల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి 2రోజులు సెలవు దినాలుగా ప్రకటించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జరిగిన మండల యాదవ సంఘం సమావేశంలో మాట్లాడుతూ... నాటి కళ్యాణి చాణుక్యులు 11శతాబ్దంలో గిరిదుర్గం పైన జాతర ప్రారంభించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుందని, శివుడిని లింగమంతుల స్వామిగాను, చౌడమ్మను శక్తి రూపిణిగా భావించి ఉంద్రకొండపై 2గదులను కట్టి జంతుబలితో నైవేద్యం చేస్తూ జాతర ప్రారంభించబడుతుందన్నారు. ఘన చరిత్ర కలిగిన ఈ జాతరకు రాష్ట్ర పండుగుగా గుర్తింపు నోచుకోకపోవడం దురదృష్టకరమని, ఈ పండుగను కేవలం కాంగ్రెస్ మాత్రమే ప్రకటించగల దని ఆశాభావం వ్యక్తం చేశారు. గొల్లగట్టు లింగమంతుల జాతర మాఘమాస పౌర్ణమి నుండి 5రోజుల పాటు జరుగుతుందని, 2రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మేకల మల్లిఖార్జునరావు, జాల శ్రీను యాదవ్, జక్కుల బ్రహ్మయ్య, సత్తి చిట్టిబాబు, కేతనబోయిన రాంబాబు, మేకల అశోక్, చిన్నబోయిన సత్యం, చిన్నబోయిన కృష్ణ, కానబోయిన బిక్షం, కానబోయిన వెంకటరాములు, అల్లిక బక్కయ్య, సత్తి వీరబాబు, మంద నాగేశ్వరరావు, చింతల వెంకయ్య, ఎర్రగడ్డ రామచంద్రయ్య, మేకల మహేష్, లాల్ కృష్ణ, మల్లాది వెంకన్న, మల్లాది లింగన్న పాల్గొన్నారు.

## మిర్చి క్వింటాకు రూ.25వేలు మద్దతు ధర నిర్ణయించాలి



*కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

మిర్చి క్వింటాకు రూ.25వేలు ధర నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు నా ఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద నిర్వహిస్తున్న రైతుల మహాధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ కోరారు. లాల్యతండా, అడవిమద్దులపల్లి, హరిచంద్రపురం, కామేపల్లి, ఊట్కూరు, పింజరమడుగు, తాళ్ళగూడెంలో రైతులలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. రాంబాబు, కృష్ణ మాట్లాడుతూ... గత 2సీజన్‌లో మిర్చి ధర పూర్తి స్దాయిలో పతనం కావడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదన్నారు. గత సంవత్సరం సీజన్ ప్రారంభంలో రూ.25వేలు ధర ఉం టే నేడు ధర రూ.12వేలకి పడిపోయిందన్నారు. మరో వైపు వైరస్, తెగుళ్ళు, నల్లి బారినపడి దిగుబడి తగ్గిందన్నారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో 4గురు మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాలకు రూ.25వేలు ధర నిర్ణయించి నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, ఖమ్మం జిల్లాలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండా సత్యనారాయణరెడ్డి, వజ్జా రామారావు, అంబటి శ్రీనివాసరెడ్డి, సకినాల శ్రీనివాసరావు, గుండా వెంకటరెడ్డి, అడపా రామనాథం, లావుడ్యా రామ, మంగిలాల్, రవి, మేడా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దంపతులను ఆశీర్వదించిన జాటోత్ జాయ్ లూసీ

*కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

ముచ్చర్ల గ్రామానికి చెందిన ముత్తి రమేష్, శ్రీదేవి దంపతుల జేష్ఠ పుత్రుడు జస్వంత్‌కి తేజస్వినితో వివాహం సందర్భంగా శుక్రవారం ముచ్చర్లలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన రిసెప్షన్ వేడుకకు ముచ్చర్ల మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల సీనియర్ మహిళా నాయకురాలు జాటోత్ జాయ్ లూసీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సాగర్ నీటి కోసం రైతుల ఆందోళన



*కల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని వాచ్యానాయక్ తండా, లింగాల గ్రామాలకు చెందిన రైతులు సాగర్ నీటి కోసం ఎన్ఎస్‌ఫి ఎస్ఈ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేపట్టారు. లింగాల మేజర్ ఆయకట్టు పరిధిలో సుమారుగా 50 ఎకరాలు ఎండిపోతున్నాయని, ఎగువ ప్రాంతానికి నీరు అందకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని, ఈలోగా వారాబంధితో నీటి సరఫరా నిలిపివేయడం వలన ఆందోళన చేయడం జరిగిందని, వెంటనే ఎస్ఈ వాసంతి స్పందించి క్షేత్రస్థాయిలో సమాచారం అందలేదని ఎస్ఈ వాసంతి ఈఈ లక్ష్మీనారాయణ మధ్య రైతుల ముందు వాగ్వాదం జరిగింది. క్షేత్రస్థాయిలో నీరందే విషయంలో పర్యవేక్షణ సక్రమంగా లేదని రైతులు ఎస్ఈకు ఫిర్యాదు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కాంతారావు, కృష్ణ, వెంకటేశ్వరరావు, హనుమంతరావు, భాస్కరరావు, మోహన్‌రావు, దయాకర్‌రావులు పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు సంఘీభావం తెలిపారు.

## దేవాలయం నిర్మాణానికి స్థలం వితరణ



*కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఇరబోయిన మదార్ దంపతులు కామేపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ మారమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి అవసరమైన విలువైన స్దలాన్ని శుక్రవారం దానంగా అందజేశారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్దలాన్ని దానం చేశారు. అనంతరం స్దలాన్ని గ్రామ పెద్దలు పరిశీలన చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాగం రంగారావు, అజ్మీరా రాందాస్ నాయక్, జర్పుల రామారావు, అజ్మీర హరి నాయక్, భూక్యా శ్రీను నాయక్, ఆంగోత్ రమేష్ నాయక్, భూక్యా సీతారాం నాయక్, అజ్మీరా లక్ష్మణ్ నాయక్, బస్సీ నాయక్, గుగులోత్ రాందాస్ నాయక్, అజ్మీరా చిన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



*కామేపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన ఇస్లావత్ కేశ్యనాయక్, అచ్చమ్మ దంపతుల కుమారుడు కుమార్ బాబు, బిక్షపతి నాయక్, భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె వన్సిక చౌహాన్‌ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీర్వదించారు. ఇల్లందు సిఈఆర్ క్లబ్ గ్రౌండ్‌లో ఆర్ అండ్ ఆర్ కాలనీలో జరిగిన వారి నిశ్చితార్ధ వేడుకలో ఎమ్మెల్యే కనకయ్య దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు శేఖర్ బాబు, రాంబాబు, తనిష్క చౌహాన్, బంధుమిత్రులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నేటి తరానికి సుష్మాస్వరాజ్ జీవితం ఆదర్శం



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:*

పద్మవిభూషణ్, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకురాలు, మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ సుష్మా స్వరాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శమని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో సుషామాస్వరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సుష్మ స్వరాజ్ తెలంగాణా ఇస్తే సంబరం లేకుంటే సమరమే అన్న మాటలు ఆయన గుర్తు చేశారు, పార్లమెంట్ లో తెలంగాణా బిల్లు పాస్ అయ్యే సమయంలో బీజేపీ పార్టీ నుంచి ప్రధాన ప్రతిపక్షరాలుగా తెలంగాణా ఏర్పాటుకు ప్రముఖ పాత్ర వహించారాని అన్నారు, ఇతరం దేశ రాజకీయాలలో ఎన్నో పదవులు పొందిన అవినీతి లేని మనిషి గా మిగిలి పోయారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జాతీయ స్థాయిలో ఎలుగెత్తిన తెలంగాణ చిన్నమ్మ భారత దేశ విదేశాంగ విధానానికి సమూల సంస్కరణలు అద్దిన గొప్ప నాయకురాలు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండలం నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, బాజా రామకృష్ణ, కంటు లక్ష్మి నారాయణ, కందరబోయిన గోపి, గెల్లా నాగసాయి, నాయకులు పులిమి వెంకటరెడ్డి, రాపల్లి కొండల్ రావు, తేజవత్ నాగరాజు, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత....

*టేకులపల్లి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త*

:టేకులపల్లి మండలంలోని బిల్లుడు తండా గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాడంతో శుక్రవారం పట్టుకున్నట్లు టేకులపల్లి ఎస్సై పి సురేష్ తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై చెడ్డ రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలి

### -- భూమిలేని నిరుపేదలకు 20 రోజుల పని కల్పించాలి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు కమలాపూర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు. నేటి నుంచి ప్రతి గ్రామంలో కనీసం 30 మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, అదే విధంగా ఉపాధి భరోసా కింద అనుమతి పొందిన క్యాటిల్ షెడ్లు, నాడేం కంపోస్ట్ పిట్స్, పొలం బాటలు, సిసి రోడ్లు, గ్రామపంచాయతీ నిర్మాణాలు, పండ్ల తోటల పెంపకం మొదలైన పనులన్నింటినీ మార్చి 25 లోగా పూర్తి చేసి, వాటికి సంబంధించిన చెల్లింపులు అన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కింద నిర్దేశించినటువంటి పని దినాలను తప్పనిసరిగా ఈ ఆర్థిక సంవత్సరము మార్చి 31 వరకు విధిగా పూర్తి చేయాలని, లేని వారిపై కఠిన చర్యలు తీసుకొనబడునని ఆదేశించారు. మండలంలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లన్ని వారం రోజుల లోపల పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శులను కోరడం జరిగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా 20 రోజుల కంటే తక్కువ పని చేసిన భూమిలేని నిరుపేదలకు మొదట 20 రోజులు నిండే విధంగా పని కల్పించాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు.

# గిరి బిడ్డల భవిష్యత్తుకై మార్గదర్శకాలు

**-కెరీర్ గైడెన్స్ కు శ్రీకారం**

**-రంగంలోకి పీవో రాహుల**

**-విద్యా సంస్థల్లో మాస్టర్ ప్లాన్**

**-విద్య,ఉద్యోగ సమాచారంపై ఫ్లెక్సీలు**

**-పీవో చర్యలతో సత్ఫలితాలు**






భద్రాచలం,ప్రభాతవార్త : గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న గిరి బిడ్డల ఉన్నతికై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ తనదైన శైలిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యా ప్రమాణాలపై ఇప్పటికే పుస్తకాల రూపకల్పన, టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మాతృభాషపై పట్టు కోసం రకరకాల సమాలోచనలు జరిపి సత్ఫలితాలను సాధించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ గిరిజన విద్యా సంస్థల్లో మరో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వైఫల్యం చెందుతున్నారని భావించిన పిఓ వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన ఇచ్చే కార్యక్రమానికి పూనుకున్నారు. టెన్త్,ఇంటర్,డిగ్రీ తర్వాత ఏ ఏ కోర్సులు చదవచ్చు, వాటి వల్ల ప్రయోజనం ఏమిటి, ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలపై సమాచారం తో కూడిన ఫ్లెక్సీలను గిరిజన విద్యా సంస్థల్లో పెట్టి గిరి బిడ్డలకు కెరీర్ గైడెన్స్ పై పూర్తి సమాచారం అందించే ప్రయత్నానికి పిఓ నడుం బిగించారు. భద్రాచలం పట్టణంలోని ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తాము ప్రభుత్వ కొలువులు ఎలా సాధించామో ఈ సందర్భంగా వారి అనుభవాలను బాల బాలికలకు ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో వారు ఏ ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారి మాటల్లో అధికారులకు తెలియజేశారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ ఉద్యోగం చేస్తానని తెలుపగా ఐఏఎస్ ఐపీఎస్ ఉద్యోగం సాధించడానికి ఎటువంటి సాధన చేయాలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ విపులంగా విద్యార్థినులకు వివరించారు.

**-గిరి బిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-ఐటీడీఏ పీవో రాహుల్**

గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బాలబాలికలు తమ తమ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి, తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు రావాలని, అందుకు తగ్గ ఎంపిక చేసుకొని విద్యలో రాణించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ పిలుపునిచ్చారు. కెరీర్




గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలలో విద్య,ఉద్యోగ సమాచారం కోసం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో పూర్తి సమాచారం ఉంటుందని ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా విద్యా సంస్థల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంస్థల్లో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్ బాలబాలికల్లో అంతరంగతంగా దాగివున్న టాలెంట్ ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, తదుపరి కోర్సులపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వెల్లడించారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకున్నా.. టీచర్లు బాల బాలికల విద్యా ప్రమాణాలను బట్టి సరైన అంచనా వేసి వారికి చక్కని సూచనలు చేయాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు సమయపాలన పాటించాలని, స్టడీ అవర్స్ కచ్చితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ పై మరింత అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష నిర్వహిస్తున్నట్లు పిఓ తెలిపారు. ప్రతి స్కూల్ నుంచి అయిదుగురు పిల్లలను ఎంపిక చేసి ఈ ప్రతిభ ప్రోత్సాహక పరీక్షకు పంపించాలని కోరారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గిరిజన విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించాలని తద్వారా ఉత్తీర్ణత శాతం పెంచాలని పిఓ సూచించారు. ప్రతి మండలంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు పాల్గొనేలా బాల బాలికలను సమీకరించి కెరీర్ గైడెన్స్ ను విజయవంతంగా నిర్వహించాలని పిఓ సూచించారు. వివిధ ఉద్యోగులచే వారు ఎలా ఉద్యోగం సంపాదించారు...? దానివల్ల కలిగిన ప్రయోజనం పిల్లలకు అర్థమయ్యేలా మోటివేషన్ క్లాసులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫే ర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు, ఏటిడివోలు వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలి**

**వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి**

**వ్యాపార నైపుణ్య శిక్షణా శిబిరాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలి**

**గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్**




ఖమ్మం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కష్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సి న సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్స న్ అన్నపూర్ణ మాట్లాడుతూ, మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రెనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సెర్ఫ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి





## బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్

**ఖమ్మం కల్చరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**

బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం శనివారం అధికారంగా నిర్వహిస్తుంది. బంజారాల ఆలోచనల్లో , వారి జీవన విధానంలో పలు మార్పులు తీసుకువచ్చిన మహానుభావుడు సేవాలాల్ మహరాజ్. మేరామాయాడి (భవాని) సేవకునిగా ఆమెకే షరతులు విధించి సాధించుకున్న మహాభక్తుడు ఆయన. ఆయన జీవితంలో మేరామాయాడి సేవతో పాటు బంజార జాతి ఉన్నతి కోసం కృషి చేశారు. బ్రిటిష్ వారు బంజారాలను చేస్తున్న హింసలను ఎదిరించి పోరాడి.. జాతి పునరుజ్జీవానికి కంకణం కట్టుకున్నారు. ఫిబ్రవరి 15న ఆయన జన్మదినం సందర్భంగా అటువంటి మహానుభావుడి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తిలోని రాంజీనాయక్ తండాకు చెందిన రాంజీనాయక్ ముగ్గురు కుమారుల్లో ఒకరు బీమానాయక్. ఆయనకు ధర్మినిబాయి అనే ధర్మపత్ని ఉంది. వీరికి 3,755ఆవులు, 6,400ఎద్దులు, గరాసియసాండ్ (ఆంబోతు), తొళారం గుర్రాలున్నాయి. అయితే వీరికి సంతానం మాత్రం కలగ లేదు. అయితే బంజారాల ఆరాధ్య దైవాలైన సాతిభవానిలలో (తొళ్జా,మత్రాల్, హింగళా,ధ్వాళంగర్,కంకాళి,దండి,సీత్లా) ఒకరైన మేరామాయాడి ధర్మినిబాయి కలలో కనిపించి ..మీకు సంతాన ప్రాప్తి కలగజేస్తాను.పుట్టిన మొదటి బిడ్డకు 12సంవత్సరాలు వయసు వచ్చిన తర్వాత అతడిని భగత్(సేవకునిగా) నియమించాలని చెప్పింది. అందుకు బీమానాయక్ దంపతులు సంతోషించినప్పటికీ.. మొదటి సంతానాన్ని భగత్‌గా చేయాల్సి వచ్చినందుకు బాధపడతారు. వీరికి 1739ఫిబ్రవరి 15న సేవాలాల్ మహరాజ్ జన్మించారు. అమ్మవారి అనుగ్రహంతో పుట్టిన సేవాలాల్ మహరాజ్ పుట్టుకతోనే మహజ్ఞానిగా ఉన్నాడు. చిన్నతనంలోనే సకల విద్యలను ప్రదర్శించేవాడు. పశువులను కాసేవాడు.ఉదయాన్నే లేచి సమీపంలోని కాళోకూండ్(నల్లకుంట)లో స్నానమాచరించి సూర్య నమస్కారాలు చేసి తన దినచర్యను ప్రారంభించేవాడు. ఎవరికి కష్టం వచ్చినా వారి సమస్యలను పరిష్కరించేవాడు. ఒకరోజు మేరామాయాడి కలలో దర్శనమిచ్చి అతడిని భగత్‌గా మారాలని సూచిస్తుంది. అయితే స్వతహాగా మద్యం ముట్టని, మాంసం తినని సేవాలాల్ మేరామాయాడితో నీకు రక్తతర్పణం చేయడం కానీ మద్యాన్ని నైవేద్యంగా ఇవ్వడం కాని చేయలేనని,తాను భక్తితో మాత్రమే పూజించగలనని..అందుకు భగత్‌గా మారడం కష్టమని చెబుతాడు.మేరామాయాడి ఆగ్రహానికి గురై భగత్‌గా మారేందుకు సేవాలాల్ నిరాకరించడంతో మేరామాయాడి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఇచ్చిన మాటను తప్పాడనే కోపంతో మేరామాయాడి సేవాలాల్ కుటుంబాన్ని ఇబ్బందులపాలు చేయాలని తలుస్తుంది. సేవాలాల్ చిన్నతమ్ముడు బాణాను, ఆంబోతును,గుర్రాలను, 3,755పుశువులను పూర్తిగా నాశనం చేస్తుంది. చివరకు సేవాలాల్‌కు ఒక పూట భోజనం కూడా కరువవుతుంది. దీంతో మేరామా యాడిని శాంతింప చేసేందుకు బీమా దంపతులు కడావ్ (ప్రత్యేక వంటకం) వండి అమ్మవారి సాక్షాత్కారాన్ని పొందుతారు.

సేవాలాల్ అమ్మవారికి కొన్ని షరతులు పెట్టి తాను భగత్‌గా ఉంటానని మాట ఇస్తాడు. తాను మాత్రం శాఖహారిగా ఉంటూ మద్యం సేవించనని ఆ వెసులుబాటుతో సేవకునిగా మారుతాడు. దీంతో అమ్మవారు అనుగ్రహించి అతని తమ్ముడిని పునర్జీవింపచేస్తూ సంపదను తిరిగి ఇస్తుంది. సంవత్సరానికి ఒకసారి కడాప్,చుర్మో (బియ్యం పిండితో చేసిన) నైవేధ్యాన్ని సమర్పిస్తామని, జీవహింసను చేయబోమని చెబుతాడు. తన నోటి నుంచి వచ్చే ప్రతివాక్కు అమలు కావాలని కోరడంతో దేవి అన్ని వరాలను ఇచ్చేందుకు సేవాలాల్‌ను అనుగ్రహిస్తుంది. దీంతో సేవాలాల్ తన అలవాట్ల ద్వారా మంచి పేరు సంపాదిస్తారు.

### బ్రిటీష్ సంస్కరణలపై తిరుగుబాటు..

భారతదేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించే సమయంలో ప్రవేశపెట్టిన సంస్కరణలు బంజారాలకు ఆశనిపాతంగా మారాయి. దీన్ని ప్రతి ఘటించిన గోర్ బంజారాలను బ్రిటీష్‌వారు విప్లవకారులుగా, సంఘవిద్రోహులుగా ముద్రవేశారు. వారిని బంధించి మతమార్పిడులు చేశారు. ఆ పరిస్థితుల్లో జాతిని కాపాడుకోవడానికి.. సేవాలాల్ కంకణం కట్టుకున్నాడు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసినట్లు చారిత్రాత్మక ఆధారాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సేవాలాల్ నైజాం నవాబుతో పోరాటం చేసినట్లు చరిత్రలో తెలిపారు. హైదరాబాద్ నగరంలోని మహరాజ్‌గంజ్ అనే ప్రాంతం ఈయన పేరుతోనే వ్యవహరించబడుతోంది. అలాగే సూరజ్‌ఖండ్ రాజుతో కూడా ఆయన యుద్ధం చేశాడు.

సేవాలాల్ తన చివరిదశలో యత్మర్ జిల్లా డిగ్రాస్ తాలూకాలోని రూయీా అనే తండాలో నివసించాడు. మేరామాయాడి కటాక్షంతో తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన సేవాలాల్ 1806న ఏప్రిల్14న మహారాష్ట్రలోని బేరార్‌లోని నేటి అకొలా జిల్లాలకు డిగ్రస్ నుంచి 4కిలోమీటర్ల దూరంలో పొహర అనే గ్రామంలో తన పార్థీవ దేహాన్ని వదిలారు. ఆయన కుటుంబీకులు ఆయన స్మృత్యర్థం రెండు మందిరాలను పక్కపక్కనే నిర్మించారు. ఒకటి ఆయన కోసం..మరోకటి మేరామాయాడి కోసం నిర్మించారు. పొహర ప్రాంతాన్ని 1870లో పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారు. ఈ ప్రాంతం బంజారాలు తరచుగా సందర్శించే ప్రార్థన స్థలంగా రూపుదిద్దుకుంది.ఆయన జన్మదినం సందర్భంగా సేవాగడ్ నిర్వహిస్తారు.దేవాలయ ఆవరణంలో భోగ్ బండారోలో నిర్వహిస్తారు.సేవాలాల్‌కు అంత్యంత ప్రీతీకరమైన లాపి (పాయసం),చుర్మో(బియ్యపు పిండితో రొట్టెను చేసి అందులో బెల్లం నెయ్యి కలిపి చేసే వంటకం)ను పొయ్యిలో వేసి నైవెధ్యాన్ని సమర్పిస్తారు.ఈ భోగ్ అనేది మన పూర్వీకులు నిర్వహించిన యజ్ఞం లాంటిది.ప్రస్తుతం ఆ ప్రాంతంలో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగస్తులకు స్పెషల్ క్యాజువల్ లీవులు ప్రభుత్వం ప్రకటించింది.

## జవాన్లకు నివాళులర్పిస్తున్న యువకులు అమరులైన జవాన్లకు ఘనంగా నివాళి

***గరిడేపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :***



మండలంలోని కల్మలచెరువు గ్రామంలో శుక్రవారం రాత్రి పుల్వామా పట్టణంలో జరిగిన సంఘటనలో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఫిబ్రవరి 14 2019 వ సంవత్సరంలో జమ్మూ కాశ్మీర్లోని పుల్వామా పట్టణంలో టెర్రరిస్టులు చేసిన బాంబు దాడిలో 40 మంది సిఆర్పిఎఫ్ సైనికులు మృతి చెందారు. ఈ సంఘటనలో అమరులైన జవాన్లకు కల్మలచెరువు గ్రామంలో స్థానిక ప్రజలు యువకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసి అమరులైన జవాన్లను స్మరించుకుంటూ వారి త్యాగాలను వారి సేవలను ఆదర్శంగా నేటి యువత తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో..వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

***మిర్యాలగూడ, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త***



మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో తాను సైతం అంటూ పట్టణంలోని 25వ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూవారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలో గలకృష్ణా జలాల పైపులైను లీక్ అయి కృష్ణకాలనీ ప్రధాన రహదారిపై నీరు వృదాగా పోవడంతో పాటు, అవి అక్కడ గుంతల్లో నిల్వ ఉండడంతో మురుగువాసనతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని కాలనీ ప్రజల ద్వారా తెలుసుకొని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. వారు వెంటనే స్పందించిపైపులైన్ లీకేజిని అరికట్టి సమస్యను పరిష్కరించారన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో వార్డు సమస్యలను పరిష్కరిస్తున్నజానకీరామ్‌రెడ్డిని పలువురు కాలనీవాసులు అభినందించారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.